పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 151 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 2-9-2026 పేజీలు 12 వేల 5/-

## వాద్‌నగర్ నుంచి వారణాసి వరకు..

**ప్రధాని మోదీ బర్త్‌డేకు బీజేపీ భారీ ప్లాన్..**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 :మీడియా టుడే**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ భారీ కార్యక్రమానికి సిద్ధమవుతోంది. వాద్‌నగర్ నుంచి వారణాసి వరకు 30 రోజుల యాత్ర చేపట్టనుంది. ఈ యాత్రలో పది బృందాలు పాల్గొంటాయి. ఈ యాత్ర మోదీ జన్మదినం రోజైన సెప్టెంబర్ 17న ప్రారంభమై నెల రోజుల పాటు కొనసాగనుంది ప్రధాని మోదీ జన్మస్థలమైన గుజరాత్‌లోని వాద్‌నగర్, ఆయన లోక్‌సభ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలను అనుసంధానిస్తూ ఈ యాత్ర నిర్వహించనున్నారు. వాద్‌నగర్, వారణాసి నుంచి ఒకేసారి మొత్తం 10 బృందాలు బయలుదేరనున్నాయి. వారణాసి నుంచి బయలుదేరే బృందాలు వివిధ రాష్ట్రాల మీదుగా ప్రయాణించి నెల రోజుల్లో వాద్‌నగర్ చేరుకుంటాయి. అలాగే వాద్‌నగర్ నుంచి బయలుదేరే బృందాలు వివిధ ప్రాంతాల మీదుగా ప్రయాణించి వారణాసికి చేరుకుంటాయి. ప్రతి బృందం రోజుకు దాదాపు 100 కిలోమీటర్లు ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రతి బృందంలో 10 మందికి పైగా బైకర్లు ఉండనున్నారు. అలాగే ఇతర కార్యకర్తలు బస్సుల్లో ప్రయాణించనున్నారు. ఇలా బైక్‌లు, బస్సుల్లో పట్టణాలు, గ్రామాలు, జిల్లా కేంద్రాల మీదుగా ప్రయాణిస్తూ స్థానిక ప్రజలతో బీజేపీ కార్యకర్తలు మమేకం కానున్నారు. రోజుకు సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించిన అనంతరం నిర్ణీత ప్రాంతాల్లో బృందాలు బస చేస్తాయి.

## ఢిల్లీకి మంత్రి కొండా సురేఖ..

### కాంగ్రెస్‌లో ఉత్కంఠ

- అధిష్ఠానం అత్యవసర పిలుపుతో హస్తినకు ప్రయాణం
- కేసీ వేణుగోపాల్, ఖర్గేతో భేటీకి సన్నాహాలు
- షోకాజ్ నోటీసుల నేపథ్యంలో కీలక పరిణామాలు
- హైకమాండ్ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి



**హైదరాబాద్, సెప్టెంబర్ 1: మీడియా టుడే**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ వ్యవహారం మరోసారి రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారింది. తాజా పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖ హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చిన అత్యవసర పిలుపు మేరకు ఆమె హస్తినకు వెళ్లినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ పర్యటనలో భాగంగా పార్టీ జాతీయ నాయకత్వంతో ఆమె కీలక సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కొండా సురేఖ ప్రత్యేకంగా సమావేశం కానున్నారని తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసేందుకు కూడా ఆమె అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం. తెలంగాణలో చోటుచేసుకున్న తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఈ సమావేశాల్లో చర్చ జరిగే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిలను ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలను పార్టీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలపై చర్చకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరగా, కొండా సురేఖ ఇప్పటికే కమిటీ ఛైర్మన్ మల్లు రవికి తన వివరణను సమర్పించినట్లు సమాచారం. ఆమె ఇచ్చిన వివరణను పార్టీ నాయకత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వనపర్తి వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన సమగ్ర నివేదికను కూడా టీపీసీసీ అధిష్ఠానానికి పంపింది. కొండా సురేఖ వివరణతో పాటు ఈ నివేదికలు కూడా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం పరిశీలనకు వెళ్లినట్లు సమాచారం. ఈ నివేదికలు చేరిన వెంటనే సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కొండా సురేఖ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన అంశాన్ని హైకమాండ్ ఎలా పరిగణిస్తుందో, ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఢిల్లీలో జరిగే సమావేశాల అనంతరం ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## కేంద్రం తన హామీని నిలబెట్టుకుంది

### విద్యార్థులపై ఎలాంటి చర్యలు ఉండవు: జేపీ నడ్డా..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 :మీడియా టుడే**
ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను ఎత్తివేసే ప్రక్రియను వేగవంతం చేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ ఏడాది జులై నెలలో ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోబోమని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకుందని నడ్డా పేర్కొన్నారు. కేంద్రంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసే ప్రక్రియను వేగవంతం చేసినట్లు నడ్డా తెలిపారు. విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. దేశ యువత, విద్యార్థుల అభ్యున్నతి, వికాసమే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని నడ్డా చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సెప్టెంబర్ 5న నిర్వహించాల్సిన ర్యాలీని విరమించుకుంటున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించడాన్నీ కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్వాగతించారు. కాగా, నీట్ పేపర్ లీక్‌తో దేశ రాజధాని సహా పలు రాష్ట్రాల్లో సీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. కొన్ని వారాలపాటు ఆందోళనలు కొనసాగగా.. జులై 20 నుంచి 25 మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీంతో ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో నిరసనకారులపై కేసులు నమోదయ్యాయి. అయితే, విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను సుప్రీంకోర్టు నేడు రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. సీజేపీ నిరసనలకు సంబంధించిన కేసులను ఉపసంహరించుకుంటామని, కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమన్న కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

## విద్యార్థులపై కేసులన్నింటినీ కొట్టివేసిన సుప్రీంకోర్టు

**ఢిల్లీ, సెప్టెంబర్ 1: మీడియా టుడే**
జూలై 20న కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) చేపట్టిన నిరసనల క్రమంలో విద్యార్థులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు ఇవాళ రద్దు చేసింది. క్రిమినల్ నేపథ్యం ఉన్న వారి మినహా, జూలై 20 నుంచి 25 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నమోదైన కేసులన్నింటినీ కొట్టివేస్తూ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయంతో సంతృప్తి చెందిన సీజేపీ, సెప్టెంబర్ 5న ఢిల్లీలో తలపెట్టిన భారీ మార్చ్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. జూలై 20 నాటి సీజేపీ నిరసనలకు సంబంధించి దాఖలైన కేసులను ఉపసంహరించుకుంటామని, అలాగే ఈ వ్యవహారంలో భవిష్యత్తులో కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని కూడా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. క్రిమినల్ చరిత్ర ఉన్న 2,873 మంది వ్యక్తులపై జంతర్ మంతర్ నిరసనలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఒక ఎఫ్ఐఆర్‌ను కొనసాగించడానికి కోర్టు అనుమతించింది.

## సెప్టెంబర్ 2 నుంచి ఎల్‌బీనగర్‌లో బీఆర్ఎస్ 'పోరుబాట'

### కాంగ్రెస్ హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

- సుధీర్ రెడ్డి పిలుపుతో వారంరోజుల కార్యక్రమాలు
- కాంగ్రెస్ 420 హామీలపై నిరసనలకు సిద్ధమైన బీఆర్ఎస్
- నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, సెప్టెంబర్ 1 : మీడియా టుడే**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన వైఫల్యాలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో జరిగిన ఆలస్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో "బీఆర్ఎస్ పోరుబాట" కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని ఒక ప్రైవేట్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధీర్ రెడ్డి, రానున్న కార్యక్రమాల కార్యాచరణను వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పి, ఇప్పటికీ వాటిలో అనేకం అమలు కాలేదని ఆరోపించారు. ఈ అంశాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఆర్థిక సాయం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు, రైతుబంధు, విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కౌలు రైతులకు ఆర్థిక సాయం, విద్యా భరోసా కార్డు వంటి హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు సుధీర్ రెడ్డి తెలిపారు. యువత, రైతులు, మహిళలు, విద్యా ర్థులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సెప్టెంబర్ 2న ఎల్‌బీనగర్ చౌరస్తాలో "ప్రజల పోరుబాట" పేరుతో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 3న నాగోల్ డివిజన్‌లో 22-ఏ భూముల సమస్యపై నిరసన కార్యక్రమం, సెప్టెంబర్ 4న మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై వంటావార్పు కార్యక్రమం చేపడతామని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గొంతెత్తాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 5న విద్యార్థులు, యువత సమస్యలపై సమావేశం నిర్వహించి ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ అమలును డిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 6న ఆటో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 7న "ప్రజావాణి పోరుబాట"లో భాగంగా హయత్‌నగర్, ఉప్పల్, సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు సుధీర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మమతా బెనర్జీ మేనకోడలు అనుమానాస్పద మృతి!



**కోల్‌కతా సెప్టెంబర్ 1:**
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (ువీజ) అధినేత్రి మమతా బెనర్జీ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మమత సోదరుడి కుమార్తె, 28 ఏళ్ల బృష్టి ముఖర్జీ పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లా రాంపూర్ హాట్ సమీపంలోని కుసుంబా గ్రామంలో ఉన్న నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. భవనం రెండో అంతస్తులోని ఆమె గదిలో ఉరి వేసుకుని ప్రాణాలొదిలారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతికి గల పూర్తి కారణాలు.. పోస్టుమార్టం నివేదిక, సమగ్ర విచారణ అనంతరం వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. బృష్టి ముఖర్జీ విడాకుల కేసు విచారణ దశలో ఉందని, కొన్ని సంవత్సరాలుగా ఆమె తీవ్ర మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారని, దీనికి సంబంధించి చికిత్స కూడా పొందుతున్నారని కుటుంబ సభ్యులు చెప్పారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఉద్యోగాలు రద్దవ్వడంతో, ఆమె కూడా తన ఉద్యోగాన్ని కోల్పోయారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఉద్యోగం పోయినప్పటి నుంచి ఆమె మరింత ఆందోళనకు గురైనట్లు కుటుంబ వర్గాలు తెలిపాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు మొదలుపెట్టారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల నియామకాల కుంభకోణానికి సంబంధించి బ్రిష్టి ముఖర్జీ గతంలో ఆరోపణలను ఎదుర్కొన్నారు. ఒక వైపు ఉద్యోగం కోల్పోవడం, దీనికితోడు భర్తతో విడాకుల అంశం ఆమె ఆత్మహత్యకు కారణం కావొచ్చని కుటుంబ సభ్యులు అంటున్నారు. బృష్టి ముఖర్జీ తండ్రి నిహార్ ముఖర్జీ స్థానిక తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు.

## కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు బెదిరింపు లేఖ

**ఢిల్లీ, సెప్టెంబర్ 1: మీడియా టుడే**



కేంద్ర ఆహార శుద్ధి, పరిశ్రమల శాఖ మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్‌కు ప్రాణహాని తలపెడతామంటూ బెదిరింపు లేఖ వచ్చింది. పోస్ట్ (తపాలా) ద్వారా వచ్చిన ఒక సంతకం లేని లేఖలో, 'కరుడుగట్టిన ఉగ్రవాదులు త్వరలోనే నిన్ను హత్య చేస్తారు' అని హెచ్చరించినట్లు ఆయన కార్యాలయం మంగళవారం వెల్లడించింది. ఈ లేఖలో రెండు మొబైల్ నంబర్లను కూడా పేర్కొన్నారు. తీవ్రమైన ఈ బెదిరింపు లేఖపై చిరాగ్ పాశ్వాన్ అదనపు ప్రైవేట్ కార్యదర్శి ఆలోక్ కుమార్ కేంద్ర హోంశాఖ కార్యదర్శికి అత్యవసర లేఖ రాశారు. బెదిరింపు లేఖ మూలాలు, దాని ప్రామాణికతపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ప్రస్తుతం చిరాగ్ పాస్వాన్‌కు కేంద్ర హోంశాఖ ద్వారా " కేటగిరీ భద్రత ఉంది. అయితే, ఈ బెదిరింపుల నేపథ్యంలో ఆయన భద్రతా ఏర్పాట్లను పునఃసమీక్షించి, అవసరమైతే మరింత భద్రతను పెంచాలని హోం కార్యదర్శిని కోరారు. కేంద్రమంత్రి రాబోయే బహిరంగ కార్యక్రమాలు, పర్యటనలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. దీంతో ఈ ఉత్తరం ఎక్కడి నుంచి వచ్చింది, లేఖ వెనుక ఎవరున్నారనే కోణంలో అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు.

## పాకిస్థాన్‌లో శతాబ్ద కాలం నాటి హిందూ దేవాలయం కూల్చివేత కలకలం



**మదర్సా విస్తరణ కోసం ఆలయం ధ్వంసం చేశారన్న ఆరోపణలు**
**నరోవల్ జిల్లాలో ఆగస్టు 21న ఘటన**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మైనారిటీ సంఘాల డిమాండ్**
**ఆలయాన్ని పునర్నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**నరోవల్ (పాకిస్థాన్), సెప్టెంబర్ 1: మీడియా టుడే**
పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో శతాబ్ద కాలం నాటి చరిత్ర కలిగిన ఒక హిందూ దేవాలయాన్ని కూల్చివేసిన ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. నరోవల్ నగరం పరిధిలోని సిరాజ్ గ్రామంలో ఆగస్టు 21న ఈ సంఘటన చోటుచేసుకుంది. సమీపంలో ఉన్న ఒక ఇస్లామిక్ మత విద్యాలయం విస్తరణ కోసమే ఆలయాన్ని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని మైనారిటీ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని పాకిస్థాన్ మసీహా మిల్లత్ పార్టీ వెలుగులోకి తీసుకువచ్చింది. ఆలయ నిర్మాణాన్ని కొందరు వ్యక్తులు ప్రణాళికాబద్ధంగా కూల్చివేశారని ఆ పార్టీ చైర్మన్ అస్లాం పర్వేజ్ సహోత్రా ఆరోపించారు. గతంలో ఆలయం సమీపంలోని భూమిని సంబంధిత ట్రస్ట్ బోర్డు సదరు మత విద్యాలయానికి లీజుకు ఇచ్చిందని, అయితే అద్దె చెల్లింపుల్లో సమస్యలు తలెత్తడంతో ఆ లీజును రద్దు చేసినట్లు తెలిపారు. లీజు రద్దు అయినప్పటికీ ఆలయ స్థలంలోని కొంత భాగాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలోనే ఆక్రమణలను తొలగించి ఆస్తిని సీల్ చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవి అమలు కాలేదని మైనారిటీ సంఘాలు విమర్శిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై ఆగస్టు 28న స్థానిక ప్రజలు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు కలిసి పంజాబ్ అదనపు హోం కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆలయ కూల్చివేతకు బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధ్వంసమైన ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించాలని, దేశవ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలు, గురుద్వారాలు, చర్చిలకు తగిన రక్షణ కల్పించాలని మైనారిటీ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతు న్నాయి. మతపరమైన వారసత్వ కట్టడాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని వారు అభిప్రాయపడ్డారు.

# సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలి



**సూర్యాపేట / హుజూర్ నగర్ (మీడియా టుడే) సెప్టెంబర్ 01.**
సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 4న సూర్యాపేట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ జిల్లా కార్మికులకు పిలుపునిచ్చారు. హుజూర్ నగర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపడం వల్ల రవాణా, వాణిజ్య, పారిశ్రామిక, ఉపాధి రంగాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై స్పష్టత ఇవ్వాలని, జిల్లాను ప్రాజెక్టులో భాగస్వామ్యం చేయాలని, స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బుల్లెట్ ట్రైన్‌ను సూర్యాపేట మీదుగానే నడపాలని, ఈ డిమాండ్ సాధన కోసం జరిగే ఉద్యమానికి కార్మికులు పూర్తి మద్దతు ఇవ్వాలని అన్నారు. సూర్యాపేటలో జరిగే భారీ ర్యాలీకి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొమరరాజు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, మండల కోశాధికారి కస్తాల శాంతయ్య, టౌన్ కోశాధికారి కంచుపాటి రాంబాబు, ఉపతల వెంకన్న, ఉప్పతల్ల నరేష్, షేక్ నాగుల్ మీరా, చల్లా జయకృష్ణ, ఉపతల రామకృష్ణ, కూరాకుల వీర నాగేశ్వరరావు, షేక్ అక్బర్, బెస్త మధు, రాజేష్, వెంకటేశ్వర్లు, సైదులు, నరేష్, మల్లేశ్వరరావు, వెంకటమ్మ, సుమిత్ర, సుశీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 01 న్యూస్**
రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానంలో నిర్వహించిన 43వ వార్షిక బోనాల ఉత్సవాలు, కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ఆర్మూర్‌లో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సేవలు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 1 :**
ఆర్మూర్ పట్టణంలో కీళ్ల సమస్యలు, మోకాళ్లు, తుంటి నొప్పులతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ లోకేష్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో రోబోటిక్ అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు అందిస్తున్నారు. ఆర్థోపెడిక్స్‌లో 14 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఆయన ఇప్పటివరకు 5,000 కు పైగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు, 1,000 కు పైగా రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలు చేసినట్లు తెలిపారు. రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌తో పాటు కాంప్లెక్స్ ట్రామా, కీహోల్ సర్జరీ, లిగమెంట్ గాయాల చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం ఉన్నట్లు పేర్కొన్నారు. రోబోటిక్ సాంకేతికతతో రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా శస్త్రచికిత్సను ఖచ్చితంగా ప్రణాళిక చేసుకుని ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో అమర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం సింగపూర్‌లో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ఫెలోషిప్ పూర్తి చేసినట్లు తెలిపారు. టెక్నాలజీతో పాటు వైద్యుడి అనుభవం, రోగిని క్షుణ్ణంగా పరీక్షించడం, సరైన చికిత్సా విధానాన్ని ఎంపిక చేయడం చికిత్స విజయవంతానికి కీలకమని డాక్టర్ లోకేష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. ఆర్మూర్‌లో ప్రతి నెల సేవలు హైదరాబాద్‌కు వెళ్లలేని కీళ్ల సమస్యల బాధితులకు ప్రయోజనం కలిగించేలా డాక్టర్ లోకేష్‌కుమార్ గుప్తా ప్రతి నెల మొదటి మంగళవారం ఆర్మూర్‌లోని లక్ష్మీనారాయణ ఫిజియోథెరపీ క్లినిక్‌ను సందర్శించనున్నారు. కీళ్ల సమస్యలు, తీవ్రమైన గాయాలు, లిగమెంట్ సమస్యలు, జాయింట్ రీప్లేస్‌మెంట్ అవసరమైన వారికి నిపుణుల సలహాలు అందించనున్నారు. యశోద గ్రూప్ హైదరాబాద్‌లో సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్‌సిటీ ప్రాంతాల్లో నాలుగు ఆసుపత్రులను నిర్వహిస్తోంది. మొత్తం 4,000 పడకల సామర్థ్యంతో వివిధ వైద్య విభాగాల్లో ఆధునిక చికిత్సలు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## జర్నలిస్ట్ కు పరామర్శించిన అయ్యప్ప శ్రీనివాస్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 1 :**
ఆర్మూర్ పట్టణంలో అనారోగ్యంతో ఉన్న ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కలిగొట చిన్నను పరామర్శించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ఆర్మూర్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కలిగొట చిన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ఆయనను పరామర్శించారు. మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ కలిగొట చిన్న త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి తన విధుల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయనకు ధైర్యం చెప్పి, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షేర్ ఒడ్డెన్న, చిన్నరెడ్డి, లింగం, నరేష్, వజ్ర ఒడ్డన్న మామిడిపల్లి చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంది

**ఇక్కడ సీనియర్ నాయకులు చంద్రబాబు కెసిఆర్ లతో పోరాడారు..**

**వాళ్ళిద్దరూ రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు..**

**ఇప్పుడు రేవంత్ తో పోరాడుతున్నారు... రేవంత్ కూడా రెండుసార్లు ముఖ్యమంత్రి అవుతారు..**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 1**
జగిత్యాల లో ని మోతె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో వెయ్యి రోజుల పండుగ ను ఘనంగా జరుగుతుంది.. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ..ప్రజల కు అండగా ప్రభుత్వం ఉంటుంది...జగిత్యాల నియోజకవర్గం లో ఇప్పటికీ దాదాపు 160 మంది ప్రభుత్వ డాక్టర్లు ఉన్నారు..15 పల్లె దావకానాలు కేవలం జగిత్యాల లో మాత్రమే ఉన్నాయి..25 లక్షల వ్యవసాయ కుటుంబాలకు 21 వేలకోట్ల రుణమాఫీ జరిగింది..కేంద్ర ప్రభుత్వం 12 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతం పెంచడం వలన అదనంగా119 కోట్ల మెడికల్ కళాశాల ప్రాజెక్టుకు 25 కోట్లు ఢిల్లీకి పన్నుల రూపంలో పోతున్నాయి..గత ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కేవలం 14 కోట్ల మాత్రమే మంజూరు చేసింది...నూకపల్లి అర్బన్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ బిల్లుల బకాయిలను గత ప్రభుత్వం చెల్లించలేదు.. ప్రస్తుత ప్రభుత్వం వాటిని చెల్లించడమే కాకుండా 32 కోట్ల రూపాయలతో డ్రైనేజ్ వి,ద్యుత్ సౌకర్యం కల్పించాం.38 వేల కోట్ల రూపాయల కాళేశ్వరం అప్పును రేవంత్ ప్రభుత్వం కట్టింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది..ఇక్కడ సీనియర్ నాయకులు గతంలో చంద్రబాబు నాయుడుతో పోరాడాను, కెసిఆర్ తో పోరాడాను అని అంటారు.. ఆయన పోరాడిన ఇద్దరు కూడా రెండుసార్లు ముఖ్యమంత్రులు అయ్యారు..ఇప్పుడు ఆయన రేవంత్ తో పోరాడుతున్నాడు రేవంత్ కూడా రెండుసార్లు ముఖ్యమంత్రి అవుతాడు అంటూ వ్యాఖ్యానించాడు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హిందూ స్మశానవాటికలో మొక్కలు నాటిన చేయూత స్వచ్ఛంద సంస్థ



**వరంగల్, మీడియా టుడే, సెప్టెంబర్ 01**
పట్టణం లోనిలేబర్ కాలనీ హిందూ స్మశానవాటికలో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించే లక్ష్యంతో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జీడబ్ల్యూఎంసీ హార్టికల్చర్ విభాగం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 18, 19, 27, 16వ డివిజన్లకు చెందిన కాలనీ పెద్దలు, నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జీడబ్ల్యూఎంసీ హార్టికల్చర్ విభాగం అధికారి ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రిస్తూ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలు సహకరించాలని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మామిడాల రమేష్ బాబు కోరారు. కార్యక్రమం అనంతరం హిందూ స్మశానవాటిక వినియోగం కోసం లాకుం రవి సుమారు రూ.3 లక్షలకు పైగా విలువైన స్వర్గరథాన్ని విరాళంగా అందించారు. స్మశానవాటిక అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో చేయూత సంస్థ అధ్యక్షులు మామిడాల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మూడేడ్ల సతీష్, ఉపాధ్యక్షులు కుందారపు రాజేందర్, బేతి అశోక్ బాబు, ముఖ్య సలహాదారు కుసుమ సత్యనారాయణ, కోశాధికారి అనుముల జనార్ధన్, సలహాదారు గంట రమేష్, సభ్యులు గడ్డమీది రాజేష్, బేతి మదన్ మోహన్, బేతి రాజు, కుడికాల శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాలనీ పెద్దలు బండి సత్యం, జోగు చంద్రశేఖర్, బంక కుమారస్వామి, పోలు బిక్షపతి, కనుకుంట్ల రంజిత్, ఆవుల రమేష్, గుండా స్వామి, కుడికాల కుమారస్వామి, మామిడాల రాజారాం,యూత్ సభ్యులు దేవునూరి రాజు, బొడ్డు రాకేశ్ తదితరులు హాజరయ్యారు.

## పూనెం సరోజకు ఘన సన్మానం

**- మహిళా కాంగ్రెస్‌లో కొత్త బాధ్యతలు**



**మణుగూరు ,ఆగస్టు 31 (మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా నియమితులైన పూనెం సరోజకు రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారానికి పూనెం సరోజ ఇప్పటికే చేస్తున్న సేవలను కొనసాగిస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. జిల్లా మహిళా కాంగ్రెస్‌లో ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకురాలు ఎండీ షబానా, కోరి శ్యామలతో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని పూనెం సరోజకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములకు ఆహ్వానం



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )సెప్టెంబర్ 01 న్యూస్**
: శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 58వ డివిజన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్, జనప్రియ మహానగర్‌లో నిర్వహించనున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలకు మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ అందెల శ్రీరాములును ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ అందెల శ్రీరాములను మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీకృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.
ఈ సందర్భంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## కూతురు జన్మదిన వేడుకలకు రక్తదానంతో మరింత ప్రత్యేకత

**మహన్వి పుట్టినరోజు సందర్భంగా తండ్రి రాజ్‌కుమార్ యాదవ్ రక్తదానం**




**జగిత్యాల మీడియా టుడే -సెప్టెంబర్ 1:**
కూతురు జన్మదినాన్ని పురస్కరించుకుని తండ్రి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. గొల్లపల్లి మండల పరిధిలోని గుట్టల్లపల్లె (బి బి రాజ్ పల్లి) గ్రామానికి చెందిన తిప్పనవేని రాజ్‌కుమార్ యాదవ్ తన కుమార్తె మహన్వి జన్మదిన సందర్భంగా జగిత్యాలలోని నేలవెల్లి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. కూతురు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని రాజ్‌కుమార్ యాదవ్ తెలిపారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ద్వారా ఇతరులకు కూడా స్ఫూర్తినివ్వాలని ఆయన పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లేనని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనప్పుడు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.

## మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి

**రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 01**
మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మహేశ్వరం మండల ఫ్యూచర్ సిటీ జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలన్నది ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటు ద్వారా మహేశ్వరం ప్రాంతానికి పెద్ద ఎత్తున అభివృద్ధి అవకాశాలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో, మండలంలోని కొన్ని గ్రామాలను మాత్రమే కాకుండా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను సమగ్రంగా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షులు రఘుపతి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, చిక్కుళ్ల శివప్రసాద్, దత్తు, జేఏసీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగారెడ్డి కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరైన కేఎల్ఆర్



**బాలాపూర్ (మీడియా టుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 01**
ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఈవెంతారా కన్వెన్షన్‌లో జరిగిన జగారెడ్డి గారి కుమారుడి నిశ్చితార్థ వేడుకకు కేఎల్ఆర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జగారెడ్డి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాతతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను కేఎల్ఆర్ కలుసుకుని స్నేహపూర్వకంగా ముచ్చటించారు. కేఎల్ఆర్ హాజరుతో నిశ్చితార్థ వేడుకలో సందడి నెలకొంది. జగారెడ్డి కుటుంబంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని చాటుకుంటూ కేఎల్ఆర్ వేడుకలో కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులతో కలిసి ఆప్యాయంగా మెలిగారు.

## నూతన ఉప తపాలాకార్యాలయాన్నిప్రారంభించిన తపాలా శాఖసూపరింటెండెంట్ వి.వీరభద్ర స్వామి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 1మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లిసబ్ .పోస్ట్మాస్టర్. జి.కృష్ణయ్య అధ్యక్షతన నేలకొండపల్లిలోమంగళవారం నూతన ఉపతపాలా కార్యాలయాన్నిDCDP-DakCommunity Development Programme కార్యక్రమం ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్ర మానికిముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఖమ్మంజిల్లాతపాలాకార్యాలయాల సూపరింటెండెంట్ వి.వీరభద్ర స్వామి నూతన ఉప తపాలాకార్యాల యాన్నిప్రారంభించారు.ప్రత్యేక అతిథిగా ఖమ్మం సౌత్.సబ్. డివిజన్(పోస్టల్) ఇన్స్పెక్టర్. పి.శ్రీని వాస్,పాల్గొన్నారు.ఈ కార్యక్ర మానికి నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్శీలంవెంకటలక్ష్మి ,నేలకొండపల్లి ఏఎంసిచైర్మన్ .వెన్నుపూసల సీతారాములు, ఐపిపిబిమేనేజర్.రాజేష్.హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇతర ప్రముఖులు తమ సందేశాల్లో తపాలా శాఖ అందిస్తున్న వివిధ సేవలు, పొదుపు పథకాలు, బీమా, ఐ పి పి బి సేవల ఉపయోగం గురించి ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డి సిడిపికార్యక్రమంలో భాగంగా ప్రజలకు తపాలా శాఖ అందిస్తున్న వివిధ ప్రజా ప్రయోజనకరమైన సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోMail Overseersఎంలక్ష్మణ్ ,పి.నాగేశ్వ రరావు, ఎస్ఓ.పరిధిలోనిబిపిఎంలు,లు కార్యాలయ సిబ్బంది పోస్టల్ అసిస్టెంట్స్ కాచారి, పోస్ట్ మెన్ ఉపేందర్ రెడ్డి.నూతన ఉప తపాలా కార్యాలయం ద్వారా నేలకొండపల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన తపాలా సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈకార్యక్రమంలో బి పి ఎం లు గోవిందరావు. ఉపేందర్. మోహన్ రావు. కృష్ణవేణి.జానకమ్మ .సందీప్.అజయ్. రామకృష్ణ. సత్యనారాయణ సింగ్.సూచిత.చరిత. సత్యనారాయణ.నవ్య. జయవర్ధన్. ఏ బి పి ఎం లు ఓంకారమ్మ. అనూష.రాకేష్. ప్రణయ్. తిరుమలేష్ దీపక్. చంద్ర శేఖర్.తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు




**నడిగూడెం, సెప్టెంబర్01 (మీడియా టుడే)–:**
గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సమాజంలో చదువుతోనే గుర్తింపు లభిస్తుందని నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో బ్రహ్మకుమారి సంస్థ ,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిషాముక్తుభారత్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు .ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సత్ప్రవర్తన సన్మార్గంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు చుక్క వీరయ్య ,రాము , కోరారు .ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యూనిట్ ఆఫీసర్స్ కర్నాటి శ్రీధర్ గుండు నాగరాజు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ తేరాల ఉపేందర్ అధ్యాపకులు బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు రవీందర్ నాగమణి పాల్గొన్నారు

## ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 1 (మీడియా టుడే):
మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వే ను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 1):**



భూ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. 22 ఏ నిషేధిత భూములు పెండింగ్ రెవెన్యూ సంస్థలను నిబంధనల ప్రకారం త్వరలో పరిష్కరించాలని సూచించారు. భూభారతి ఐజిఆర్ఎస్ డేటాతో పోల్చి ఖచ్చితమైన వివరాలు సిద్ధం చేయాలని తెలిపారు. పెండింగ్ సాదాబై నామ సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## వాట్సప్ తో ఫిర్యాదులు చెయ్యవచ్చు మంత్రి జూపల్లి

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 1):**



ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీలు దరఖాస్తులలో 8185885127 వాట్సాప్ నెంబర్ కు పంపవచ్చునాని సూచించారు.వాట్సాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ విధానంతో ప్రజల సమయం పని దినాలు వృధా కాకుండా ఉంటాయని పేర్కొన్నారు.

# భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### 70 గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా సర్వే పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా సెప్టెంబర్01(మీడియా టుడే)**
ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులు బాధ్యతాయుతంగా నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.మంగళవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ-సర్వే, భూభారతి తదితర రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా కార్యాచరణ రూపొంది ంచుకొని, దాని ప్రకారం పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ, కొలతలు, భూ వివరాల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రామచంద్రపురం గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత రికార్డులు, రైతుల వివరాలను పక్కాగా పరిశీలించి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తూ, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు.అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకొని,



నిర్దేశించిన గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం పంచాయతీ సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్‌కు సర్పంచ్ శ్రీలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు వినతి



**ములుగు జిల్లా ఏటూరునాగారం, సెప్టెంబర్ 1 (మీడియా టుడే):**
ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, వీధి దీపాలు, చెత్త సేకరణ వంటి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఐఏఎస్‌కు గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూరునాగారం గ్రామం వేగంగా విస్తరిస్తుండటంతో ప్రస్తుతం సుమారు 3,600 నివాస గృహాలకు పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల నిర్వహణకు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.30 మంది అదనపు సిబ్బంది కావాలి సుమారు 22 కిలోమీటర్ల పరిధి కలిగిన మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రస్తుతం 16 మంది సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు అదనంగా 30 మంది మల్టీ పర్పస్ వర్కర్లను నియమించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.తాగునీరు, వీధి దీపాల నిర్వహణకు సిబ్బంది కొరతగ్రామంలో 66 నీటి ట్యాంకులు, విస్తృతమైన పైప్‌లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ లీకేజీల పర్యవేక్షణకు కేవలం ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపారు. అలాగే సుమారు 1,420 వీధి దీపాల కనెక్షన్ల నిర్వహణకు కూడా ఇద్దరు సిబ్బందే పనిచేస్తున్నారని వివరించారు. దీంతో ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.మరో రెండు చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేయాలిగ్రామంలో చెత్త సేకరణకు ప్రస్తుతం రెండు ట్రాక్టర్లు మాత్రమే ఉండటంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సేవలు అందించడం కష్టంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీకి మరో రెండు హైడ్రాలిక్ చెత్త సేకరణ వాహనాలు (టాటా ఏస్) మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఏటూరునాగారం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బంది, చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, భూక్యా జంపన్న, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, మల్కా రమేష్, తాడూరి రఘు, దయ్య అశోక్, రమేష్ రెడ్డి, లింగాల రమణారెడ్డి, నరసింహ నాయక్, చేన్న విజయ్, ఎండి ఖాజా పాషా, పాలెం శ్రీనివాస్, చిన్ని కృష్ణ, కోయిల మహేష్, బాడిశె నాగ రమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, భూక్యా అమర్ సింగ్, ముడతనపల్లి మోహన్, ముంజల బిక్షపతి, పోరిక విజయ్, బైక్ అని ఓదేలు, కోళ్ల వెంకన్న, కర్ర రవీందర్, వేణుగోపాల్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 1**
సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జిల్లాలో “30 పోలీస్ యాక్ట్–1861” అమలు ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, భారీ సమావేశాలకు అనుమతి లేదు ప్రశాంత వనపర్తి కోసం ప్రజలందరూ పోలీసుశాఖకు సహకరించాలివనపర్తి, జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగించడం, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం, అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నివారించడం లక్ష్యంగా సెప్టెంబర్ - 1 నుంచి సెప్టెంబర్ - 30 వరకు “30 పోలీస్ యాక్ట్–1861” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ లిసునిత రెడ్డి, ఐపీఎస్., ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న ఎలాంటి కార్యక్రమమైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు, భారీ స్థాయి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, “30 పోలీస్ యాక్ట్” నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత మరియు సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల




ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినట్లయితే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ తెలిపారు.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు

### - శ్రీమొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ.




**మణుగూరు , సెప్టెంబర్ 1(మీడియా టుడే):**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీమొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీకి సంబంధించిన కరపత్రాన్ని మణుగూరు సురక్ష బస్టాండ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దండ నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మణుగూరు పూల మార్కెట్‌లోని శ్రీదేవి మెడికల్ షాప్ వద్ద ఈ నెల 13వ తేదీ సాయంత్రం నుంచి 14వ తేదీ ఉదయం వరకు మట్టి గణపతులను అందజేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, భావితరాల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని కోరారు.సంస్థ వ్యవస్థాపకుడు చెరుకుపల్లి ఉపేందర్ రావు మాట్లాడుతూ,భావితరాల భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఉప్పాడ అనిత, ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి రమాదేవి, సహాయక కార్యదర్శి పూజారి జ్యోతి, గౌరవ సలహాదారులు వరలక్ష్మి, ఇండ్ల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి బత్తుల సుజాత, ఆగమ, జ్యోష్ణ, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు సాంబ, బింగిని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడికి నిరసనగా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 1):**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై నిన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ యువమోర్చా (బీజేవైఎం) అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ నాయకులు మంగ్య నాయక్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం, ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాల గొంతునుఅణ చివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించుకోవడం, రాజకీయ ప్రత్యర్థులపై దాడులను ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని, దాడులకు భయపడకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దాడులను కొనసాగిస్తే తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని, తెలంగాణలో బీజేపీ శక్తి ఏమిటో కాంగ్రెస్ నాయకత్వం గుర్తుంచుకోవాలని అన్నారు.అనంతరం బీజేపీ, బీజేవైఎం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమం అనంతరం పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ



అరెస్టులు, కేసులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు చందు లాల్ చౌహాన్, శివ చంద్ర, రేనయ్య, బయ్య రాజు, అమర్, ఎన్. రాజు, శ్రీకాంత్, శివ, అజయ్ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.5 కోట్ల ఆరోపణలపై సమాధానం చెప్పాలి

**కోదాడ మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నేత రావెళ్ల కృష్ణారావు ధ్వజం**

**కాంగ్రెస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**ముందు మీ చరిత్ర చూసుకోండి.. ఆ తర్వాత ఇతరులపై విమర్శలు చేయండి**

**కోదాడ, సెప్టెంబర్ 01 (మీడియా టుడే)–:** కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావెళ్ల కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మావతి రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలకు పాల్పడటం రాజకీయ సంస్కారం కాదని మండిపడ్డారు. ప్రజల్లో గౌరవం ఉన్న నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదని హితవు పలికారు."కాంగ్రెస్ పార్టీ కోసం రూ.5 కోట్లు తీసుకున్నారనే ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పాలి. పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు ఏం సమాధానం చెబుతారు?" అని రావెళ్ల కృష్ణారావు ప్రశ్నించారు. భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని, అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను మోసం చేసి సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుని అందుబాటులో లేకుండా పోయారనే ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ముందు గతాన్ని బయటపెట్టండి.. తర్వాత విమర్శలు చేయండిరాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమేనని, అయితే ఒక నాయకుడి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని కృష్ణారావు అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి నాయకుడు తన గత రాజకీయ ప్రస్థానానికి జవాబుదారీగా ఉండాలని సూచించారు. తనపై వస్తున్న ఆరోపణలకు ప్రజల సమక్షంలో సమాధానం చెప్పకుండా ఇతర నాయకులపై విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు. పద్మావతి రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.రూ.5 కోట్ల వ్యవహారంపై క్లారిటీ ఇవ్వాలిరూ.5 కోట్లు తీసుకున్నారనే ఆరోపణలు నిజమా? కాదా? అన్న విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించారనే ఆరోపణలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మాజీ ఎమ్మెల్యేపై ఉందన్నారు. ఆరోపణలకు సమాధానం చెప్పకుండా రాజకీయ ప్రత్యర్థులపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పార్టీ మార్పులు, రాజకీయ సమీకరణాలు ఎవరి వ్యక్తిగత నిర్ణయమైనప్పటికీ, గతంలో తనతో ఉన్న నాయకులు, కార్యకర్తలకు ఇచ్చిన హామీలు, చేసిన వ్యవహారాలపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయతే అసలు పెట్టుబడి అని, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన వారు ఇతరులకు నీతులు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ నేతలపై నోరు అదుపులో పెట్టుకోవాలిపద్మావతి రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని కృష్ణారావు తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉంటే విధానాలపై విమర్శలు చేయాలని, వ్యక్తిగత విమర్శలకు దిగడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ప్రజా జీవితంలో ఉన్న నాయకులు మాటతీరులో సంయమనం పాటించాలని, రాజకీయ విమర్శలను ప్రజా సమస్యలకే పరిమితం చేయాలని కోరారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాలపై చర్చించకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తుందని అన్నారు.ఆరోపణలకు జవాబు చెప్పే దమ్ముందా?"ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తనపై ఉన్న ఆరోపణలకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ నాయకులను విమర్శించే ముందు తన రాజకీయ గతాన్ని ప్రజల ముందు ఉంచాలి. రూ.5 కోట్ల వ్యవహారంపై పూర్తి వివరాలను వెల్లడించాలి" అని రావెళ్ల కృష్ణారావు సవాల్ విసిరారు.రాజకీయంగా విమర్శలు చేయడానికి ఎవరికైనా హక్కు ఉందని, అయితే ఆ విమర్శలు వాస్తవాలు, ఆధారాలపై ఉండాలని అన్నారు. వ్యక్తిగత కక్షలు, రాజకీయ స్వార్థంతో నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కించపరిచేలా మాట్లాడితే తగిన రీతిలో ప్రజాక్షేత్రంలోనే సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు.ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందాంరాజకీయ విమర్శలను స్వాగతిస్తామని, అయితే ఆరోపణలు చేస్తే వాటికి ఆధారాలు చూపాలని కృష్ణారావు అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు కాకుండా వాస్తవాలను ప్రజల ముందుంచాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలతో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేయవద్దని హితవు పలికారు.మాజీ ఎమ్మెల్యే ముందుగా తనపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పి, అనంతరం కాంగ్రెస్ నాయకులపై మాట్లాడాలని రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదని, పార్టీ శ్రేణులు ఐక్యంగా ఎదుర్కొంటాయని ఆయన స్పష్టం చేశారు.



# అప్పగించిన పని పూర్తికి ముందుండాలి

**గీతం విద్యార్థులకు ఉద్బోధించిన నౌకాదళ కమోడోర్లు జితేంద్రన్, బి.ఆర్. రాజు**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 1 :** నాయకత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ, అప్పగించిన పనిని పూర్తిచేయడానికి ఒక నాయకుడు ఎల్లప్పుడూ ముందుండాలని కమోడోర్ ఎం. జితేంద్రన్ వీఎస్ఎం అన్నారు. భారతదేశ స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన, మరో కమోడోర్ బి.ఆర్. రాజుతో కలిసి మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. 'భారత నావికాదళం: నాయకత్వం, ఇంజనీరింగ్, జీవితకాల అభ్యాసం' అనే అంశంపై వారు ప్రసంగించారు. వెంచర్ డెవలప్ మెంట్ సెల్ (వీడీసీ), ఈ–క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జితేంద్రన్ మాట్లాడుతూ, కొచ్చిన్ షిప్ యార్డులో ఒక ప్రతిష్టాత్మకమైన దార్శనికతను వాస్తవ రూపంలోకి మార్చిన తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. విక్రాంత్ అధికారికంగా సేవలోకి ప్రవేశించడానికి ముందే ఆయన పదవీ విరమణ చేసినప్పటికీ, చైర్మన్ గా తన పదవీ కాలంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక అంశాలను పర్యవేక్షించారు. ఈ విమాన వాహక నౌకలో దాదాపు ఐదు వేల మంది సిబ్బంది శిక్షణ పొందారని ఆయన వెల్లడించారు. ఒక ఆధునిక విమాన వాహక నౌకను నిర్మించడంలో ఉండే సంక్లిష్టతలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఐదు మిలియన్లకు పైగా భాగాలను ఒకచోట చేర్చడంలో ఇమిడి ఉన్న క్లిష్టమైన ఇంజనీరింగ్, సేకరణ, అసెంబ్లీ ప్రక్రియలను కమోడోర్ జితేంద్రన్ విపులంగా తెలియజేశారు. నిర్మాణ ప్రక్రియ సమయంలో అసలు నౌకలోకి ప్రవేశంపై కఠినమైన నియంత్రణలను పాటిస్తూనే, సరఫరాదారులకు డిజైన్లను తెలియజేయడానికి త్రీడి నమూనాలను ఎలా ఉపయోగించారో వివరించారు. విద్యార్థులు, అధ్యాపకుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, వర్ధమాన ఇంజనీర్లు క్షుణ్ణమైన విశ్లేషణ, వినూత్న ఆలోచనల ద్వారా ఆచరణాత్మక ఇంజనీరింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. అంతే కాకుండా, విద్యార్థులు తమ ఇంజనీరింగ్ సామర్థ్యాలను, సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్ (డీఎస్) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సాధనాలుగా స్వీకరించాలన్నారు. కమోడోర్ బి.ఆర్. రాజు, తన విశిష్ట నావికాదళ వృత్తి, 1965 ఇండో–పాకిస్తాన్ యుద్ధ సమయంలోని అనుభవాల నుంచి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. సముద్రంలో తన సేవను గుర్తుచేసుకుంటూ, కరాచీ సమీపంలో పాకిస్తాన్ నావికాదళ కదలికలను నిశితంగా గమనిస్తూ దాదాపు 20 రోజుల పాటు నీటి అడుగున గడిపిన సవాలుతో కూడిన అనుభవాన్ని తెలియజేశారు. జలాంతర్గామి కార్యకలాపాల యొక్క కఠినమైన స్వభావాన్ని విడమరచి చెప్పారు. ఎక్కువ కాలం నీటి అడుగున ఉండటానికి అసాధారణమైన ఓర్పు, క్రమశిక్షణ, సంసిద్ధత అవసరమని స్పష్టీకరించారు. నాయకత్వం, ఇంజనీరింగ్ నైపుణ్యం, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసానికి నిదర్శనంగా నిలిచిన ఈ ఇద్దరు విశిష్ట నావికాదళ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునేందుకు, ఈ ముఖాముఖి కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులకు ఒక అరుదైన అవకాశాన్ని కల్పించింది. వారి ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇవ్వడంతో, ఈ కార్యక్రమం అత్యంత సమాచార భరితంగా, ఆసక్తికరంగా సాగింది. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యను వాస్తవ ప్రపంచ సవాళ్లతో అనుసంధానించుకోవడానికి, అలాగే నాయకత్వం, ఆవిష్కరణ, సాంకేతికత, దేశ నిర్మాణంపై విలువైన దృక్పథాలను పొందడానికి ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన వేదికగా నిలిచింది.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసిన చిట్కుల్ కాంగ్రెస్ నాయకులు

**త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న చిట్కుల్ కాంగ్రెస్ ముఖ్య నేతలు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 1 :** పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాన్‌చెరు మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ లు కలిసి మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావును కోకాపేట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చిట్కుల్ కాంగ్రెస్ నాయకులు పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డిను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, చిట్కుల్ గ్రామ అభివృద్ధి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వల్లెపు వెంకటేష్, రాజ్ కుమార్, మురళి యాదవ్, కాంగ్రెస్ నాయకులు మడగుల సంతోష్, మంజలి శ్రీను, వల్లెపు రాయుడు, భీమ, యాది, మాడుగుల వెంకట్ పాల్గొన్నారు. చిట్కుల్ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలనే ఆసక్తిని కాంగ్రెస్ నాయకులు వ్యక్తం చేసినట్లు తెలిసింది. త్వరలోనే పలువురు చిట్కుల్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఈ సందర్భంగా సంకేతాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి, చిట్కుల్ గ్రామ ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రజా ఉద్యమాలు, ప్రజల సమస్యలపై పార్టీ నాయకత్వం చేస్తున్న పోరాటం పట్ల ఆకర్షితులై పలువురు నాయకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. త్వరలో చిట్కుల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ పరిణామం పటాన్‌చెరు నియోజకవర్గ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ తలారి ఆంజనేయులు, బేగరి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, గుండారపు సంపత్ గారు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 1 :** పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇస్నాపూర్, చిట్కుల్, లకడారం వార్డులలో రూ. 3.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పటాన్ చెరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ సుమలత, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి హేయమైన చర్య

**కాంగ్రెస్ గూండాల దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి**

**-- బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**




**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 1(మీడియా టుడే న్యూస్ )** బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతో పాటు నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి ఇంటిపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీకి చెందిన గూండాల చర్యలను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించాలి తప్ప, ప్రత్యర్థి పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం, నాయకుల ఇళ్లపైకి వెళ్లి భయభ్రాంతులకు గురిచేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు."రాజకీయ సిద్ధాంతాలను రాజకీయంగానే ఎదుర్కోవాలి.. రాళ్లు, కర్రలు, దాడులతో కాదు. బీజేపీ కార్యాలయంపై దాడి అంటే అది కేవలం ఒక పార్టీపై జరిగిన దాడి మాత్రమే కాదు.. ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ కక్షలు, దాడుల సంస్కృతికి తెరలేపడం దురదృష్టకరమన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని ఎవరైనా ప్రయత్నిస్తే అది ఎన్నటికీ సాధ్యం కాదని స్పష్టం చేశారు.ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి ఘటనకు నిరసనగా కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం నాంపల్లి ఘటనకు నిరసనగా నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ విలువలను కాపాడేందుకు బీజేపీ శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తన పోరాటాన్ని కొనసాగిస్తుందని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు."దాడులతో బీజేపీని అడ్డుకోలేరు.. ప్రజా పోరాటంతో కాంగ్రెస్‌కు తగిన సమాధానం చెబుతాం" అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజా రాణి, పార్లమెంట్ కో–కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జీవన్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షుడు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకులు కోమల్ రెడ్డి, అబోతు రాజు, బాల్నే జగన్, మహేందర్ రెడ్డి, దుంకా రంజిత్, అన్న లింగయ్య, బచ్చు ఎంకన్న, సమ్మయ్య, నూనె రంజిత్, మహిళా నాయకురాళ్లు సరిత, ప్రతీక్ష సింగ్, కాసుల నాగేంద్రబాబు, వల్లె పర్వతాలు, ముత్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కుంకీస విఘ్నేష్ గౌడ్, ఎర్ర రాజు, శివ తదితరులతో పాటు నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువ

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి

**తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్లు**

**పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు డిమాండ్**




**ఏటూరునాగారం: మీడియా టుడే** ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్లు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు మాట్లాడుతూ సీపీఎస్ విధానం కారణంగా ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఉద్యోగులకు నెలకు కేవలం రూ.1,000 నుంచి రూ.2,000 వరకు మాత్రమే పెన్షన్ అందుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం ప్రభుత్వ సేవలో పనిచేసిన ఉద్యోగులకు ఇంత తక్కువ పెన్షన్ రావడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేసి ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని వారు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో గోనె రవీందర్, బానోత్ సూర్య, కొర్ర రాజన్న, బడుగు రాజు, పొన్నం సాంబయ్య, మాధురి, సులోచన, జయశ్రీ, శోభ, రవళిక తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గేను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - కాంగ్రెస్ ఎస్సీ విభాగం తానూర్ మండల అధ్యక్షుడు పవార్ సాయినాథ్ డిమాండ్




**తానూర్, సెప్టెంబర్ 1 మీడియా టుడే ప్రతినిధి**
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, దళిత నాయకుడు మల్లికార్జున్ ఖర్గేను అవమానించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తానూర్ మండల అధ్యక్షుడు పవార్ సాయినాథ్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఖర్గే పట్ల జరిగిన అవమానకర ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవార్ సాయినాథ్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులను కించపరిచేలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, దళిత నాయకుడిగా మల్లికార్జున్ ఖర్గే దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆయన పట్ల అవమానకరంగా వ్యవహరించిన ఘటనను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పవార్ సాయినాథ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు ఉండవచ్చని, అయితే వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన విఫలం బి.ఆర్.ఎస్ సమర భేరి

### విన్నూత్న నిరసనలతో 6 గ్యారంటీలు,420హామీల అమలుకై డిమాండ్

**మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 1.**
ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ 1000 రోజుల పాలన విఫలమైన రోజు బి.ఆర్.ఎస్ పార్టీ చేబట్టబోయే ఆందోళన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ హయాములో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని మార్పు పేరిట అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి 1000రోజుల పాలనలో సంక్షేమం మాయమై విధ్వంస పాలన సాగుతోందని దుయ్యబట్టారు.పభుత్వ మొద్దు నిద్రను తట్టిలేపి ఇచ్చిన 6గ్యారంటీలు, 420హామీలు,11డిక్లరేషన్లు అమలు చేసేదాకా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీలలో రైతులకు రైతు భరోసా కింద 4ఎకరాల రైతుకు 1,02000వేల రూపాయలు,రుణమాఫీ కింద 2లక్షలు బకాయి పడ్డారు.పంటకు బోనస్ కిందా ఎకరాకు 75వేలు,రైతు కూలీలకు 24000,నిరుద్యోగ భృతి1లక్ష 32వేలు,విద్యా బరోసా 5లక్షలు,ఆటో కార్మికులకు 24వేలు,ప్రతి మహిళకు 82,500,వృద్ధులకు,బీడీ కార్మికులకు,దివ్యాంగులకు66000,కళ్యాణలక్ష్మి –ధిముబారక్ తులం బంగారం బాకీ,విద్యార్థినులకు స్కూటీ బాకీ,ఫీజ్ రియాంబర్స్మెంట్ 12వేల కోట్లు బకాయి పడ్డదని మన పోరాటం ద్వారా ప్రజలకు బకాయిపడ్డ రూపాయలు ఇచ్చేదాకా పోరాడాలని పిలుపునిచ్చారు.' సర్"పై సమీక్షనియోజ కవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ బి.ఎల్.ఏలు, నాయకులు ఓటర్ జాబితా సవరణలో క్రియాశీలకంగా పనిచేశారని అభినందించారు. లక్ష్యం ముగిసిందని ఏమర్పాటును వీడి ఓటర్లకు వచ్చిన నోటీసుల పట్ల అప్రమత్తంగా ఉండి నోటీసుల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్,జిల్లా



గ్రంథాలయ మాజీ చైర్మెన్ బి. లక్ష్మయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాజీ ఎంపిపి కృష్ణా నాయక్ మాజీ జెడ్.పి.టి. సి కర్రెస్వామి, కౌన్సిలర్.మురళీ సాగర్,మండల పార్టీ అధ్యక్షులు కె.మాణిక్యం,గంధం. పరంజ్యోతి,రాళ్ళ .కృష్ణయ్య,వనం. రాములు,దిలీప్ రెడ్డి, అల్వాల. వెంకట్ రెడ్డి,రఘువర్ధన్ రెడ్డి,సర్పంచుల శోభా,తిరుపతయ్య,శేఖర్,నాగమ్మ,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# మణుగూరు పోలీస్‌శాఖకు సింగరేణి సీఎస్ఆర్ సహకారం

### - కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార హాల్ నిర్మాణానికి రూ.50 లక్షలు



**మణుగూరు, సెప్టెంబర్ 1(మీడియా టుడే):**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం సహకరిస్తోందని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్‌శాఖ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మణుగూరులో కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార హాల్ నిర్మాణానికి 2025–26 ఆర్థిక సంవత్సరానికి సీఎస్ఆర్ నిధుల కింద మొత్తం రూ. 50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సింగరేణి––భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్‌శాఖ మధ్య అవగాహన మేరకు మంజూరైన రూ. 50 లక్షల్లో తొలి విడతగా రూ. 25 లక్షలు ఇప్పటికే అందజేయగా, తాజాగా రెండో విడతగా మరో రూ. 25 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజుకు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అందజేశారు. దీంతో హాల్ నిర్మాణానికి మంజూరైన మొత్తం రూ. 50 లక్షల సీఎస్ఆర్ నిధులు రెండు విడతల్లో విడుదలైనట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో నిర్మించనున్న ఈ హాల్‌లో ప్రజలు తమ ఫిర్యాదులను సులభంగా నమోదు చేసుకోవడంతో పాటు కౌన్సెలింగ్, ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు, టాయిలెట్ల ఏర్పాటుకు కూడా ఇందులో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ, సింగరేణి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో ప్రజల సంక్షేమానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి సీఎస్ఆర్ ద్వారా సహకరించడం సంస్థ సామాజిక బాధ్యతలో భాగమన్నారు. నిధుల వినియోగం, పనుల పురోగతిని నిబంధనల ప్రకారం పర్యవేక్షించడంతో పాటు వినియోగ ధ్రువపత్రాలను కూడా పరిశీలిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ,మణుగూరులో కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షల సీఎస్ఆర్ నిధులను రెండు విడతల్లో అందించిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, డీజీఎం (సివిల్) శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువ నీటి కోసం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాస్తారోకో

### దిగొచ్చి కాల్వకు నీటిని విడుదల చేసిన అధికారులు



**హాలియా టౌన్,నల్లగొండ జిల్లా,మీడియా టు డే బ్యూరో**
ఎస్ఎల్ బిసి లో లెవెల్ కెనాల్ కు, నీళ్లు విడుదల చేయాలని కోరుతూ మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాగర్ జాతీయ రహదారిపై రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాకు దిగారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల సాగు, తాగు నీటి అవసరాల కోసం చెరువులను నింపాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న అధికార పార్టీ నేతలు బిఆర్ఎస్ పార్టీ ధర్నాను పోలీసుల సహకారంతో అడ్డుకునేందుకు శత విధాలుగా ప్రయత్నించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి ధర్నా చేయకుండా పోలీసులు శత విధాలుగా అడ్డుపడినప్పటికీ హైదరాబాద్–నాగార్జునసాగర్ రహదారిపై ధర్నా చేయడంతో దిగొచ్చిన ప్రభుత్వం వరద కాలువకు నీళ్లు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ధర్నాకు కూర్చున్న పది నిమిషాల లోపే అధికారులు వరద కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల తాగు సాగునీటి అవసరాలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని అన్నారు శ్రీశైలం జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వందలాది టీఎంసీల నీటిని అక్రమంగా తరలించకపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చకపోవడం బాధాకరమన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పట్టడం లేదని ఎద్దేవా చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఆంధ్ర ప్రభుత్వం చేస్తున్న దోపిడిని అడ్డుకొని ఉంటే ఇప్పటికే నాగార్జునసాగర్ జలాశయం పూర్తిగా నిండి సాగర్ ఎడమ కాలువ కూడా సాగు నీళ్లు వచ్చేవని తెలిపారు. నాగార్జునసాగర్ జలాశయం మా తలాపున ఉన్నప్పటికీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజానీకానికి తాగునీరు లేకపోవడం బాధాకరం సిగ్గుచేటు అన్నారు. నాగార్జునసాగర్ కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మం జిల్లాకు తాగునీటిని తీసుకుపోతుంటే ఇక్కడి నాయకులకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు నింపాలన సోయి లేకపోవడం దురదృష్టకరమన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అధికారంతో జానారెడ్డి ఆయన కుటుంబ సభ్యులు రాజకీయంగా వర్ధిల్లుతున్నారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఎస్ఎల్ బిసి లో లెవెల్ కెనాల్ తో పాటు పెద్దవూర మండలం కుంకుడు చెట్టు తండా సమీపంలో రైతులు వేసిన పొలాలను కాపాడేందుకు ఙ8, ఙ9 కెనాల్ కూడా సాగునీటి విడుదల చేయాలని ఈ ప్రాంత చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. సాగర్ ఎడమ కాలువ రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల మూడున మిర్యాలగూడకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 3 తారీఖున రైతుల కోసం రామన్న వస్తున్నందున నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పార్టీ కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్య విరుద్ధం: కరణం ప్రహ్లాద్ రావు




**కుల్కచర్ల(మీడియా టుడే)01 సెప్టెంబర్**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్‌కు చెందిన వ్యక్తులు దాడి చేయడాన్ని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు తీవ్రంగా ఖండించారు.?మంగళవారం కుల్కచర్ల బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.. రాజకీయాల్లో విమర్శలు, భిన్నాభిప్రాయాలు సహజమే, కానీ పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఇటువంటి దాడులతో బీజేపీ గొంతును ఎవరూ నొక్కలేరని, బెదిరింపులకు కార్యకర్తలు భయపడబోరని స్పష్టం చేశారు. దాడికి బాధ్యులైన వారిపై పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఘనపూర్ వెంకయ్య గౌడ్, డాక్టర్ జానకిరామ్,గాదె మహిపాల్,మాజి సర్పంచి సౌమ్యారెడ్డి, సర్పంచి వర్వాళ్ల అంజిలయ్య, బ్యాగారి శ్రీనివాస్, గడుసు మహిపాల్, సురేందర్ గౌడ్, బిజ్జారం రామచంద్రయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేరా యువభారత్ వాలంటీర్ గా గజ్జల దేవేందర్

**మీడియా టుడే ప్రతినిధి**
**వరంగల్ జిల్లా,** సెప్టెంబర్ 1 :



దుగ్గొండి – నల్లబెల్లి మండలాల మై భారత్ వాలంటీర్ గా దుగ్గొండి మండలానికి చెందిన గజ్జల దేవేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నియామక పత్రాన్ని జిల్లా యూత్ ఆఫీసర్ సంజీవ్ దేవేందర్ కు అందజేశారు. యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో సాగస్వామ్యులను చేసేందుకు ఆయన యూత్ వాలంటీర్ గా సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు దక్కిన ఈ అరుదైన అవకాశాన్ని సమర్ధవంతంగా నిర్వహించి యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి కృషిచేస్తానన్నారు.

# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 01 :**



తుక్కుగూడ––రావిర్యాల పరిధిలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కళ్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గీసుగొండ,మీడియా టుడే,**
**సెప్టెంబర్ 01**



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గీసుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి, గీసుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ దౌడు భరత్ పాల్గొని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికొండ మల్లేశం, కందికొండ మొగిలి, చాడ సంజీవరెడ్డి, బోడకుంట్ల కుమార్,వార్డు సభ్యులు దౌడు దామోదర్, దౌడు జ్యోతి, దౌడు బాబు, దౌడు సంపత్, పులిచేరి స్కైలాబ్, పసువుల మల్లయ్య, ఎండి సోనీ, మేకల జీవన్, కందికొండ సాంబయ్య, కందికొండ లింగమూర్తి, కంత్రి రవి, దౌడు కొర్నేల్, కోట చంటి, ఎండి ఫిరోజ్, బండారి నరేష్, దౌడు లడ్డు, కంత్రి రాజు, అన్నగారి కుమారస్వామి, చిన్నగారి సాయిబాబు, దౌడు నరేష్, దౌడు బొబ్బిలి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో కరివిరాల ఆదర్శ పాఠశాలకు ప్రథమ బహుమతి

### 'అమృత - AI - అమాయకత్వం' నాటికకు విశేష స్పందన

**నడిగూడెం, సెప్టెంబర్ 01(మీడియా టుడే)–:**
జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీల్లో తెలంగాణ ఆదర్శ పాఠశాల (టీఎస్ మోడల్ స్కూల్) కరివిరాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన అమృత – ాౡ× – అమాయకత్వం' అనే సైన్స్ నాటిక న్యాయనిర్ణేతలతో పాటు వీక్షకుల ప్రశంసలను అందుకుని జిల్లా స్థాయిలో మొదటి బహుమతికి ఎంపికైందని జిల్లా సైన్స్ అధికారి (డీఎస్ఓ) ఎల్. దేవరాజు తెలిపారు. ఆకట్టుకున్న 'అమృత –ాౡ× – అమాయకత్వం' నాటికప్రస్తుత సమాజంలో వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఉపయోగాలు, మానవ జీవితంపై దాని ప్రభావం, సాంకేతికత పట్ల సరైన అవగాహన లేకపోతే ఎదురయ్యే సవాళ్లు, అమాయకత్వం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులు తమ నటన ద్వారా కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని సమకాలీన అంశాలకు జోడించి సందేశాత్మకంగా విద్యార్థులు చేసిన ప్రదర్శన పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులు:గైడ్ టీచర్ ఇమ్రానా బేగం మార్గదర్శకత్వంలో విద్యార్థులు చందన, త్రివేణి, భవిత, భార్గవి, బ్యూలా, త్రిష, అవంతిక, దివ్య, కీర్తన, మైత్రి, ఉషశ్విని, హాసిని అత్యుత్తమ అభినయాన్ని కనబరిచి పాఠశాలకు




గర్వకారణంగా నిలిచారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను, వారిని సమర్థవంతంగా తీర్చిదిద్దిన గైడ్ టీచర్ ఇమ్రానా బేగంను పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీయడంలో ఇలాంటి సైన్స్ నాటకోత్సవాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి పాఠశాలకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## CPS రద్దు చేసి OPS పునరుద్ధరించాలి




ఏటూరునాగారం: సెప్టెంబర్ 1 మీడియా టుడే

పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం ప్రభుత్వ ××× ప్రాంగణంలో ఎటిఎం యూనియన్ ఏటూరునాగారం యూనిట్ అధ్యక్షులు అశోక్ సెక్రటరీ ముబీన్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ములుగు జిల్లా ఎటిఎం యూనియన్ అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ ఖాళీలను భర్తీ చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని, రావాల్సిన బకాయిలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న నిర్వహించే "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎటిఎం ములుగు జిల్లా వెల్ఫేర్ అధ్యక్షురాలు రజిత, యూనిట్ ట్రెజరర్ విక్రమ్, వెంకటేశ్వర్లు, , ఎటిఎం యూనిట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో పురుగులు

**విద్యార్థుల ఆందోళన -ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన**

**నాణ్యమైన బియ్యంతో పరిశుభ్రమైన భోజనం అందించాలని విద్యార్థుల డిమాండ్**



ఏటూరునాగారం: మీడియా టుడే

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేకపోవడంతో కొందరు విద్యార్థులు పాఠశాలలో భోజనం చేయకుండా ఇంటికి వెళ్లి భోజనం చేసి తిరిగి పాఠశాలకు వస్తున్నట్లు తెలిపారు. ఇలా ఇంటికి వెళ్లి తిరిగి రావడానికి సుమారు గంట సమయం పడుతోందని, దీంతో ఒక పీరియడ్‌లో బోధించే సబ్జెక్టును కోల్పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. దీని వల్ల తమ చదువుపై కూడా ప్రభావం పడుతోందని తెలిపారు. "మాకు మంచి, నాణ్యమైన ఆహారం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలి. సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశాం. అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లిపోతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదు" అని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై మీడియా టుడే ప్రతినిధి సంబంధిత వంట నిర్వాహకులను ప్రశ్నించగా, భోజన నిర్వహణ బాధ్యత తమది కాదని, వేరే వారి ఆధ్వర్యంలో జరుగుతుందని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. పిల్లలకు అందించే బియ్యాన్ని సక్రమంగా శుభ్రపరచి, చెత్తాచెదారం, పురుగులు లేకుండా పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ చదువులో కూడా మరింత రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్, రూ.1,18,430 నగదు స్వాధీనం**

ఏటూరునాగారం సెప్టెంబర్ 01.



పేకాట ఆడుతున్న వారిపై ఏటూరునాగారం పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1,18,430 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి మంగపేట రోడ్డులోని చెంతల బోరు సమీపంలోని వ్యవసాయ భూమిలో కొంతమంది వ్యక్తులు గుమిగూడి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో జీ. కృష్ణ, కే. ధ్రువ, జె. హరీష్, బి. సుధాకర్, పి. సదానందం, డి. చంద్రమోహన్, అశోక్‌లతో కలిసి పోలీసులు అక్కడికి చేరుకుని పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఉప్పు రాజేందర్, కుంభం రాజేష్, నర్సింహ, ఎస్‌కే అజ్మత్, మునిగల పూర్ణచందర్, కేశవేని వెంకన్నలను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.1,18,430 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ తెలిపారు. మండలంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రధాన కార్యదర్శి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక**

నారాయణపేట జిల్లా మీడియా టుడే ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 4న నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా మద్దూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చింతల్‌దిన్నె మార్గంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల కళాశాల నిర్మాణ ప్రాంగణంలో భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్, పనుల టైమ్‌లైన్‌తో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. మద్దూరు సమీపంలోని డిగ్రీ కళాశాల భవనం వద్ద ఒక స్థలంతో పాటు చింతల్‌దిన్నె సమీపంలోని మరో స్థలాన్ని పరిశీలించి, హెలిప్యాడ్ ఏర్పాటుకు అవసరమైన భద్రతా, సాంకేతిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు.



ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుస్తుగా పూర్తి చేయాలని సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అధికారులను ఆదేశించడం జరిగింది.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

**ఏడీకి మనుబోతులగడ్డ గ్రామస్థుల వినతి**

**15 రోజులుగా వెలగని వీధి దీపాలు**



ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 01, మీడియా టుడే.

వరంగల్ జిల్లా ఖానాపూర్, మండలం మనుబోతులగడ్డ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు మంగళవారం విద్యుత్ శాఖ ఏడీని కలిసి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యలను ఏడీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, కొన్ని విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు 15 రోజులుగా వెలగడం లేదని వివరించారు. గ్రామస్థుల సమస్యలను విన్న ఏడీ స్పందిస్తూ.. సంబంధిత సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్‌యాదవ్, సొసైటీ డైరెక్టర్ శివరాత్రి వెంకన్న, గౌడగు యాకన్న, ఎస్కే కమలుద్దీన్, ఎస్కే నాగులమీరా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

**వరంగల్ ఎంపీ కడియం కావ్యకు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘాల నాయకులు**



గీసుకొండ, మీడియా టుడే, సెప్టెంబర్ 01

మోడీ ప్రభుత్వం అమెరికా తో చేసుకున్న అన్ని రకాల వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై పార్లమెంట్ లో ఒత్తిడి తీసుకురావాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యకు రైతు సంఘాల నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఎస్పీ ప్రభుత్వం దేశంలోని రైతుల వ్యవసాయ కార్మికుల మరియు పారిశ్రామిక రంగంలోని సంఘటిత అసంఘటిత కార్మికుల జీవితాలను ఫణంగా పెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు బహుళజాతి సంస్థలకు అమెరికా ప్రభుత్వానికి లొంగిపోయి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేసుకుంటుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని 385 రోజులు మహా పడావ్ ఉద్యమాన్ని నడిపించి 736 రైతాంగ ఉద్యమకారుల త్యాగాలతో మూడు నల్ల చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసుకునే విధంగా పోరాడి విజయం సాధించారన్నారు. ఇప్పుడు దొడ్డి దారిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. 2014 సంవత్సరం పార్లమెంటు ఎన్నికల సమయంలో మోడీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని హామీ ఇచ్చి దేశ రైతాంగానికి ద్రోహం చేసిందన్నారు. దేశ గ్రామీణ రైతాంగం మోడీ ప్రభుత్వం అనుసరించే కార్పొరేట్ బహుళ జాతి సంస్థల అనుకూల విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో పడి రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని కేంద్రంపై వారు గుమ్మెత్తారు. రైతుల అప్పులను మాఫీ చేయలేని ప్రభుత్వం దేశ కార్పొరేట్ బడా దోపిడీదారులైన అంబానీ అదాని లాంటి దోపిడీ దారుల 16 లక్షల కోట్ల రూపాయల అప్పులను మాఫీ చేసిందన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలనిరైతులకు ఉపయోగపడే ఎరువులు విత్తనాలు పురుగుమందుల ధరలు అరికట్టాలని వారికి సబ్సిడీ ద్వారా అందజేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కనీస వేతనంగా కార్మికులకు 31 వేల రూపాయలుగా ప్రకటించాలని రైతుల భూములను విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు నూతన విత్తన బిల్లు లనుఉపసంహరించుకోవాలని రైతుల భూములను బలవంతంగా సేకరించరాదని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి గ్రామీణ వ్యవసాయ కూలీలకు 2 వందల రోజుల పని కల్పించాలని 2006 అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీ కడియం కావ్య కు వినతి పత్రం అందజేసిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్ ) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య అఖిల భారత కిసాన్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు సుధమల్ల భాస్కర్ ఏఐకేకేఎస్ జిల్లా అధ్యక్షులు వల్లందాస్ కుమార్ ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐత నగేష్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు బండి కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎల్ఎన్ఎస్ జ్యువెలరీ అధినేత అలంపల్లి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 01



ఎల్ఎన్ఎస్ జ్యువెలరీ అధినేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అలంపల్లి శ్రీనివాస్ జన్మదినం మరియు ఎల్ఎన్ఎస్ జ్యువెలరీ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఆయనకు పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మధు యాష్కీ గౌడ్ శ్రీనివాస్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ఎన్ఎస్ జ్యువెలరీ విజయవంతంగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం

**రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం చెక్కుల పంపి**

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 01

మైనారిటీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడటానికి ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా పొందే ఆర్థిక సహాయం ఎంతగానో దోహద పడుతుందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఐ కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్ఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్ ఎల్ ఎ అరికెపుడి గాంధీ, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజబుద్దీన్, ఒబెదుల్ల కొత్వాల్ మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనే ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం. స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ప్రభుత్వం అమలు చేసే ఈ పథకం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందన్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయ కుటుంబం కోసమే ఖర్చు చేస్తుంది కావున ఈ ప్రజా ప్రభుత్వము మహిళలకు పెద్ద పీట వేసింది అని తెలిపారు. ఈ పథకం క్రింద మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో 225 మైనారిటీ మహిళ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 50,000 రూపాయలు చెక్కులను అందించడం జరిగింది. పారదర్శకతను నిర్ధారించడానికి ప్రభుత్వం సహాయ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని, తుర్క కాశి ముస్లిం వర్గానికి కుల వృత్తి కి ఉపయోగపడే అరవై వేలు విలువ చేసే జనరేటర్ ఐ టూల్ కిట్ లను 57 లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేవంత్ అన్నాకా సహారా -- మిస్కినో కే లియే పథకం క్రింద మైనారిటీ జీవనోపాధి కి అవసరమైన లక్ష రూపాయలు విలువ చేసే మోపెడ్ లను, స్వయం ఉపాధి క్రింద మహిళలకు కుట్టు మెషిన్ లను అందించడం జరిగింది. మత, సామాజిక, మౌలిక సదుపాయాల కోసము ఆర్థిక సహాయం, విదేశాలలో ఉన్నత విద్యని అభ్యసించడానికి ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుం దన్నారు. ఈ ప్రజా ప్రభుత్వము 1000 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం ఎంతో గర్వంగా ఉంది అని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను చిత్తశుద్ధి తో అమలు చేస్తున్నది. గృహజ్యోతి క్రింద 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా క్వార్టర్ పరిధి లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణించడం జరుగుతుంది.




విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది. అర్హులైన ప్రతి ఒకరికి నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ లను జారీ చేసి అందరికి సన్న బియ్యం అంద చేస్తుంది. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి వ్యవసాయ పని ముట్లు, రైతు భరోసా, రైతు బీమా పథకాల అమలులో రాష్ట్రము సింహభాగంలో నిలిచింద న్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ , జనరేటర్ ఐ టూల్ కిట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రోథాలయ చైర్మన్ , అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్, కమ్యు కార్పొరేషన్ చైర్మన్, ఆర్టిఏ సభ్యుడు, మున్సిపల్ చైర్ పర్సన్స్-ఐటూకా చైర్మన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ , ప్రజాప్రతినిధులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 'నంది ఎవరో.. పంది ఎవరో' మీ పాలనే చెబుతుంది

**కెసిఆర్ పై అక్కాస్ తప్ప ఇంకా ఏమి మీ మాటలలో కనబడవు.**

**420 హామీలు ఎప్పుడు అమలు చేస్తారు..**

**వందరోజులలో అమలు చేస్తానన్న హామీలు వెయ్యి రోజులైనా అమలుకు నోచుకోవడం లేదు..**

**చిల్లర మాటలు బూతు మాటలు మాట్లాడడం ఆపు...**

**జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత..**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 1**
దావ వసంత సురేష్ మైకు దొరికిన ప్రతిసారీ కేసీఆర్ గారిపై అక్కసు వెళ్లగక్కడం, వ్యక్తిగత దూషణలకు దిగడం ద్వారా నీ స్థాయి ఏమాత్రం పెరగదు అని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు మీడియా సమావేశంలో మాట్లాడారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కెసిఆర్ గారికి రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంటదని అన్నారు.లి తెలంగాణ స్వరాష్ట్రని సాధించిన నాయకుడు కేసీఆర్ గారిని ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ గారు మరి తెలంగాణ రాష్ట్ర సాధనలో రేవంత్ రెడ్డి పాత్ర ఏంటి అని అన్నారు...? రేవంత్ రెడ్డి 1000 జన్మలెత్తినా కూడా కేసీఆర్ గారి తో సరితూగవు అని అన్నారు. పాలన ఎలా చేయాలో అని ఆలోచన పక్కనబెట్టి మైకు దొరికితే చాలు కెసిఆర్ గారి ఫ్యామిలీ ని తిడుతూ కాలయాపన చేయడం తప్ప ఆరు గ్యారెంటీలు 420 హామీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదు అని అన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తానని చెప్పి వెయ్యి రోజులైనా కూడా అమలు చేయలేదు నువ్వు నందివో పందివో అని నీ వెయ్యి రోజుల పాలనలోనే తేటతెల్లమైందని అన్నారు. తెలంగాణ సాధించిన అటువంటి నాయకుడు కేసీఆర్ గారు నిజంగా నందీశ్వరుడు మరియు తెలంగాణ జాతిపిత అని అన్నారు. కెసిఆర్ గారి పై నోరు పారేసుకోవడం చాలా సులభం కానీ ఆ కేసిఆర్ లాగా పాలన చేయడం రేవంత్ రెడ్డి వల్ల కాదు అని అన్నారు. ప్రజలు విసిగించుకునే విధంగా తెలంగాణ ప్రజలచే అతి తక్కువ సమయంలో ఎక్కువ తిట్లు తిన్న ముఖ్యమంత్రిగా ఎవరైనా ఉన్నారు అంటే రేవంత్ రెడ్డి మాత్రమే... చిల్లర మాటలు బూతు మాటలు ఇప్పటికైనా మాట్లాడడం ఆపి సూర్యుడు మీద ఉమ్మితే తిరిగేది నీ మీద పడుతుందని సూర్యుడు యొక్క తేజస్సు ఏమాత్రం తగ్గదు అని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. లి తెలంగాణ రాష్ట్రంలో ఏ ఊరికి వెళ్ళిన ఏ పల్లె కెళ్ళిన మళ్ళీ కేసీఆర్ గారి రావాలంటున్నారని రేవంత్ రెడ్డి లాంటి చిల్లర బూతు మాటలు మాట్లాడి నాయకుడు వద్దు అంటున్నారని అన్నారు. లి తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు కేసీఆర్ గారి నాయకత్వమే శ్రీరామరక్ష అని, కెసిఆర్ గారి పై అన్న మాటలకు వెంటనే బేషరతుగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# పేదల సామాజిక గౌరవానికి ప్రతీక నూతన రేషన్ కార్డు

**పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా సెప్టెంబర్01 (మీడియా టుడే)** పేదల సామాజిక గౌరవానికి నూతన రేషన్ కార్డు ప్రతీకగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ములుగు, మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలానికి 1,809, మల్లంపల్లి మండలానికి 621 చొప్పున మొత్తం 2,430 నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతన కార్డులను మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం పథకం ప్రయోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు.మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారిందని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని అన్నారు.గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రేషన్ కార్డులను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం జేబులో సులభంగా తీసుకెళ్లగలిగేలా స్మార్ట్ కార్డులను రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. రేషన్ సరుకులు పొందడానికే కాకుండా వివిధ ధ్రువపత్రాల జారీ, ఆరోగ్యశ్రీ తదితర అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రాధాన్యమిస్తూ నూతన కార్డులను అందిస్తున్నామని, ఇంకా కార్డులు అందని అర్హులకు రానున్న రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.మారుమూల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పింఛన్ల దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 4 లక్షల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తిస్తామని తెలిపారు.అర్హులైన వారు తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అర్హులకు దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని కోరారు.ములుగు నియోజకవర్గానికి ఇప్పటివరకు 5 వేలకు పైగా ఇండ్లను లబ్ధిదారులకు అందించామని, ఇంకా అనేక పేద కుటుంబాలకు ఇండ్ల అవసరం ఉందని తెలిపారు. సర్వేలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ములుగులో అధికంగా ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. రెండో విడతలో అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గుడిసెల్లో నివసించే అర్హులైన కుటుంబాల వివరాలతో జాబితాలను ఖరారు చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు సిమెంట్ ధరల నియంత్రణపై ప్రభుత్వం పలు సిమెంట్ కంపెనీలతో చర్చలు జరుపుతోందని తెలిపారు.సన్నబియ్యం పంపిణీ, అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేని, డీఎం కృష్ణవేణి, తహసీల్దార్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అరకొర వైద్యం రోగుల ప్రాణాలతో ప్రయోగాలా

**రోజుకు రెండు ఇంజక్షన్లు, రెండు గోలీలు ఇస్తే చికిత్స పూర్తయినట్టేనా**

**మూడు పూటలా భోజనం, మూడు పూటలా మందులు ఇస్తే రోగం నయమైపోతుందా**

**తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఇదే వైద్యమా?**




**సెప్టెంబర్ 1 వినోద్ మీడియా టుడే**
కొత్తగూడెం : సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సేవలపై రోగులు, వారి కుటుంబ సభ్యుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులను పూర్తిస్థాయిలో పరీక్షించి, అవసరమైన చికిత్స అందిస్తున్నారా? లేక కొన్ని ఇంజక్షన్లు, మందులు ఇచ్చి బాధ్యత ముగించుకుంటున్నారా? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రోగి ప్రాణం విలువైనది వైద్యం సేవగా ఉండాలి భయపెట్టే వ్యవస్థగా కాదు ప్రశ్నిస్తున్నారు కొందరు నర్సులు రోగులపై, వారి బంధువులపై మండిపడుతున్నారన్న సత్యాలుగ వినిపిస్తున్నాయి నర్సులను ఏదైనా ప్రశ్నించాలంటేనే రోగులు, వారి కుటుంబ సభ్యులు భయపడాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ప్రశ్న అడిగితే భయం ,చెప్పుకుంటే బాధ,చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన రోగి తన ఆరోగ్య పరిస్థితి గురించి అడగడం తప్పా? తమ కుటుంబ సభ్యుడికి ఎలాంటి చికిత్స అందిస్తున్నారో తెలుసుకోవడం నేరమా? వైద్య సేవలు అంటే కేవలం మందులు ఇవ్వడం, ఇంజక్షన్లు చేయడం మాత్రమే కాదు. రోగిని ఆప్యాయంగా పలకరించడం, అతని సమస్యను వినడం, అవసరమైన పరీక్షలు నిర్వహించడం, వ్యాధికి తగ్గ చికిత్స అందించడం కూడా వైద్య సేవల్లో భాగమే అని తెలుసుకోవాలి

**సింగరేణి హాస్పిటల్ ప్రభుత్వ ఆసుపత్రికి సమానమవుతోందా?**

సింగరేణి కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ కోసం పనిచేస్తున్నారు. అలాంటి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై లేదా అయితే సింగరేణి ఆసుపత్రిలో వైద్య సేవలపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు వస్తున్నాయి? కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన, గౌరవప్రదమైన చికిత్స అందుతుందా? లేక ప్రభుత్వ ఆసుపత్రుల తరహాలో నిర్లక్ష్య ఆరోపణలుగ కనిపిస్తున్నాయా నర్సుల హడావుడి, రోగుల ఆవేదన కొనసాగుతుందా? సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలి రోగులపై వస్తున్న ఆరోపణలను సింగరేణి ఉన్నతాధికారులు, వైద్య విభాగం వెంటనే పరిశీలించాలి. ఆసుపత్రుల్లో వాస్తవ పరిస్థితిపై విచారణ జరిపి, రోగులకు సరైన చికిత్స అందుతోందా లేదా అనే అంశాన్ని స్పష్టం చేయాలి. రోగులు రోగి బంధువులు కోరుకుంటున్నారు

# బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షుడు రెమడాల రమేష్ సహా నాయకుల అక్రమ అరెస్టు

**- కాంగ్రెస్ దాడులను, పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం**




**త్రిపురారం: సెప్టెంబర్ 1 మీడియా టుడే**
**( నల్గొండ జిల్లా బ్యూరో )**
నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులపై జరిగిన దాడి ఘటనను భారతీయ జనతా పార్టీ త్రిపురారం మండలం తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం సాయంత్రం డాక్టర్ వర్షిత్ రెడ్డి ఇంట్లో ఆయన లేని సమయంలో, ఆయన తల్లి మరియు మామగారు మాత్రమే ఉన్న సందర్భంలో కాంగ్రెస్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి వారిపై భౌతిక దాడికి పాల్పడటంతో పాటు, ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేసి, మహిళ అని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో దూషించారని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమైన విషయం.ఈ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురైన డాక్టర్ వర్షిత్ రెడ్డి గారిని, ఆయన తల్లి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నల్లగొండకు వెళ్తున్న బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షులు శ్రీ రెమడాల రమేష్ గారిని తెల్లవారుజామున పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం తీవ్ర అభ్యంతరకరం.అంతేకాకుండా, నల్లగొండకు శాంతియుతంగా వెళ్తున్న పలువురు బీజేపీ నాయకులను మార్గమధ్యంలో అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న వారినే అరెస్ట్ చేయడం ఎందుకు?ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా పోలీసులు ఏ సందేశాన్ని ఇస్తున్నారో సమాధానం చెప్పాలి.భారతీయ జనతా పార్టీ భయపడే పార్టీ కాదు, బెదిరింపులకు లొంగే పార్టీ కాదు. కార్యకర్తలపై ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నాం.

**డిమాండ్లు:**

1. డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారి కుటుంబంపై జరిగిన దాడిపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరపాలి. 2. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. 3. బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షులు శ్రీ రెమడాల రమేష్ సహా అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి. 4. శాంతియుతంగా ప్రయాణిస్తున్న బీజేపీ నాయకులను అడ్డుకుని అరెస్ట్ చేసిన ఘటనపై పోలీసు అధికారులు వివరణ ఇవ్వాలి. 5. భవిష్యత్తులో రాజకీయ కక్ష సాధింపులకు తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను అణచివేయడం ద్వారా సమస్యలను పరిష్కరించలేరు. దాడులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులతో బీజేపీ గొంతును అణచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదు.బాధితులకు న్యాయం జరిగే వరకు, అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో తన పోరాటాన్ని కొనసాగిస్తుంది.

# స్మశాన వాటికకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందేనా

**చెత్త కుప్పల దుర్గంధంలో చివరి ప్రయాణం -రామవరం స్మశాన వాటిక దారిపై మున్సిపాలిటీ నిర్లక్ష్యం**



**సెప్టెంబర్ 1 వినోద్ మీడియా టుడే**
రామవరం: మనిషి బ్రతికున్నప్పుడు కనీస సౌకర్యాలు కల్పించని పరిస్థితులు ఎన్నో చూస్తున్నాం. కానీ, చనిపోయిన వ్యక్తికి చివరి వీడ్కోలు పలికేందుకు స్మశాన వాటికకు వెళ్లే దారిని కూడా పరిశుభ్రంగా ఉంచలేని పరిస్థితి రామవరంలో నెలకొంది. అంత్యక్రియల కోసం స్మశాన వాటికకు వెళ్లే ప్రజలు దుర్గంధం భరించలేక ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రామవరం స్మశాన వాటిక బ్రిడ్జి పక్కనున్న సందులో పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి ఉంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, కుళ్లిపోయిన వ్యర్థాలు, మురుగు నీరు కనిపిస్తున్నాయి. వర్షాకాలం కావడంతో ఈ చెత్త నుంచి భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. ఆ దారిలో నడిచి వెళ్లడమే ప్రజలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు చెబుతున్నారు.అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో స్మశాన వాటికకు వస్తుంటే, అక్కడి దుర్గంధం మరో నరకయాతనగా మారుతోందని ప్రజలు వాపోతున్నారు. "బ్రతికి ఉన్నవాళ్లకు విలువ లేకపోయినా, కనీసం చనిపోయిన వాళ్లకు గౌరవం ఇవ్వాలి కదా" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన వ్యక్తిని చివరి ప్రయాణానికి సాగనంపే ప్రాంతమైన స్మశాన వాటిక పరిసరాలు ఇలా చెత్తతో నిండిపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. దేవుడితో సమానంగా భావించే మరణించిన వ్యక్తి అంత్యక్రియలకు వెళ్లే దారే దుర్గంధంతో నిండిపోతే అధికారులకు మాత్రం కనిపించడం లేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు ఆ ప్రాంతంలో చెత్తను చూసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా చెత్త తొలగింపుపై చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో చెత్త కుళ్లిపోయి మరింత దుర్వాసన రావడంతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు కళ్లుతెరవాలని, స్మశాన వాటికకు వెళ్లే దారిలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.చనిపోయిన వారికి చివరి వీడ్కోలు పలికే దారినైనా చెత్త, దుర్గంధం నుంచి విముక్తి కల్పించండి అంటూ రామవరం ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# అబ్బాపూర్ బంగారు పుస్తెలతాడు చోరీ కేసు ఛేదన

**ముగ్గురు పాత నేరస్థుల అరెస్ట్**




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (మీడియా టుడే)**
ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్బాపూర్ గ్రామంలో వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడు చోరీకి గురైన కేసును పోలీసులు ఛేదించారు. ఈ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, దొంగిలించిన బైక్ మరియు నేరానికి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**నిందితుల వివరాలు:**

ఈ కేసులో అరెస్ట్ అయిన వారిలో పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సిరిగిరి ప్రసాద్ (20), నిర్మల్ జిల్లా బంగారుపేటకు చెందిన కూలీ పండుగ రమేష్ (38), మరియు నిజామాబాద్ జిల్లా సారంగాపూర్‌కు చెందిన కూలీ గుంజి గంగాధర్ (50) ఉన్నారు. వీరంతా గతంలో వివిధ కేసుల్లో జైలులో ఉన్న సమయంలో ఒకరికొకరు పరిచయమయ్యారు.

**అబ్బాపూర్‌లో చోరీ జరిగిందిలా:**

ప్రధాన నిందితుడు సిరిగిరి ప్రసాద్ జీవనోపాధి కోసం తిరుగుతూ అబ్బాపూర్ గ్రామంలోని ఒక ఇంటి వద్ద వృద్ధురాలు ఒంటరిగా ఉండటాన్ని గమనించి దొంగతనానికి ప్లాన్ వేశాడు. ఆగస్టు 19న మిగిలిన ఇద్దరితో కలిసి అబ్బాపూర్ చేరుకుని, రాత్రి సమయంలో గ్రామంలోని ఒక ఇంటి ముందున్న ఎరుపు రంగు హోండా షైన్ బైక్‌ను దొంగిలించారు. అనంతరం అర్ధరాత్రి వేళ బయటకు వచ్చిన వృద్ధురాలిని బెదిరించి ఆమె మెడలోని 4.280 తులాల బంగారు పుస్తెలతాడును తెంపుకుని పారిపోయారు

**ానాల తనిఖీల్లో చిక్కిన దొంగలు:**

చోరీ చేసిన సొత్తును దాచిపెట్టి, మళ్లీ దొంగతనాల కోసం అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారులో రెక్కీ నిర్వహిస్తుండగా నిందితులు పోలీసులకు చిక్కారు. సెప్టెంబర్ 1న ఉదయం జమిలారావుపల్లి ౯ జంక్షన్ వద్ద ములుగు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పారిపోయేందుకు యత్నించిన వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

నిందితుల నుంచి 4.280 తులాల బంగారం (2 పుస్తెలు, 3 గుండ్లు, 1 పుస్తెలతాడు), అబ్బాపూర్‌లో దొంగిలించిన హోండా షైన్ బైక్, మరో మోటార్ సైకిల్ (టూ 22 ఎ 2802) మరియు నేరానికి వాడిన ఎర్టిగా కారు (టూ 22 దీ 8601) ను స్వాధీనం చేసుకున్నారు. కేసును ప్రతిభావంతంగా ఛేదించిన సిఐ సురేష్, ఎస్ఐ వెంకటేష్ మరియు సిబ్బందిని ములుగు డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలకు సర్పంచ్ చొరవతో సరికొత్త రూపం




**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 1):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని లింగోటం గ్రామ ప్రభుత్వ పాఠశాల రూప రేఖలు మారాయి. గ్రామ సర్పంచ్ జయప్రకాష్ చొరవ తీసుకొని పాఠశాలకు పెయింటింగ్ వేయించడంతోపాటు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన సర్పంచ్కు విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుల త్యాగాలకు గౌరవం దక్కాలి

**దొమ్మాటి కిరణ్‌కుమార్‌రావు**

**- సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి**

**- 250 గజాల స్థలం, పింఛన్, ఆరోగ్య కార్డులు కల్పించాలి**

**ఉప్పల్, సెప్టెంబర్ 1 (మీడియా టుడే ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించి, వారి సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని జేఏసీ మాజీ కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మాటి కిరణ్‌కుమార్‌రావు అన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో సానుకూలంగా స్పందించి నిర్ణయాలు తీసుకోవడం హర్షణీయమన్నారు.రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, తమ జీవితాలను సైతం ఫణంగా పెట్టారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.ఉద్యమకారుల రుణం తీర్చుకునే దిశగా 250 గజాల నివాస స్థలం, చేయూత పింఛన్, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన అమలు చేసి, వారి త్యాగాలకు తగిన గౌరవం కల్పించాలని కోరారు. ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయం ఉద్యమకారుల్లో నూతన విశ్వాసాన్ని నింపిందని దొమ్మాటి కిరణ్‌కుమార్‌రావు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై సమరభేరికి సిద్ధం కావాలి

**ములుగు మహా ధర్నాను విజయవంతం చేయాలి**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్**

**మల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 01( మీడియా టుడే)**




కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న ములుగులో నిర్వహించనున్న మహా ధర్నా, భారీ రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ములుగులో మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపడుతున్నట్లు పేర్కొన్నారు.మల్లంపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. సెప్టెంబర్ 2న ఉదయం 9 గంటలకు మల్లంపల్లి శివం గార్డెన్ నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి, ములుగులో జరిగే మహా ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గులాబీ సైనికులు ఐక్యంగా కదిలి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలెపు శ్రీనివాస్ కోరారు.

# గోకరకుంట చెరువు భూములపై అక్రమాల ఆరోపణలు.. అధికారుల మౌనం ఎందుకు?

**సర్వే నంబర్లు 3, 5, 6లో అక్రమ లేఅవుట్.. సర్వే నంబర్ 2లో కబ్జా యత్నం**

**. కుంటలో మట్టి నింపి క్రికెట్ గ్రౌండ్, నిర్మాణాలు.. ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం**

**సమగ్ర సర్వే, క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని దయానంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి డిమాండ్**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (సెప్టెంబర్ 1):**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర మండలం గోధుమకుంట గ్రామ పరిధిలోని గోకరకుంట చెరువు భూమితో పాటు పరిసర సర్వే నంబర్లలో ఆక్రమణలు, అక్రమ లేఅవుట్ కార్యకలాపాలు జరుగుతున్నాయని సర్వే నంబర్ 2 భూమి యజమానులు సామల దయానంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,...

**3, 5, 6లో అక్రమ లేఅవుట్ ఆరోపణలు:**
గోకరకుంటకు సంబంధించిన సర్వే నంబర్ 4, సర్వే నంబర్ 3 రికార్డులను ఆధారంగా చేసుకొని సర్వే నంబర్లు 5, 6లో హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా ఓపెన్ ప్లాట్లుగా లేఅవుట్ చేస్తున్నారని వారు ఆరోపించారు. లేఅవుట్‌లో సర్వే నంబర్ల హద్దులు, భూమి విస్తీర్ణం, పట్టాదారుల హక్కులను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు.

**సర్వే నంబర్ 2లో కబ్జా యత్నం:**
తమకు చెందిన సర్వే నంబర్ 2 భూమిలోకి అక్రమంగా చొరబడి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 2, 3, 4, 5, 6కు సంబంధించిన భౌతిక హద్దులను క్షేత్రస్థాయిలో గుర్తించి, రెవెన్యూ రికార్డులతో సరిపోల్చాలని డిమాండ్ చేశారు.

**కుంటలో మట్టి నింపి క్రికెట్ గ్రౌండ్.. నిర్మాణాలు:**
గోకరకుంట సర్వే నంబర్ 4లో మట్టి నింపి క్రికెట్ గ్రౌండ్‌గా వినియోగిస్తున్నారని, ఇతర నిర్మాణాలు కూడా చేపట్టినట్లు వారు తెలిపారు. కుంట భూమిని వినియోగిస్తూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కుంటలో మట్టి నింపడం వల్ల చెరువు సహజ స్వరూపం, నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**కుంట భూమిలో రైతుబంధు ప్రయోజనాలా?**
కుంట భూమిని గ్రౌండ్ తదితర కార్యకలాపాలకు వినియోగిస్తున్నప్పటికీ, అదే భూమికి సంబంధించి రైతుబంధు పథకం కింద ప్రయోజనం పొందుతున్నారనే ఆరోపణలపై కూడా అధికారులు విచారణ జరపాలని వారు కోరారు. సంబంధిత రెవెన్యూ రికార్డులు, పథకం లబ్ధిదారుల వివరాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**అధికారులకు ఫిర్యాదులు.. చర్యలు శూన్యం:**
ఈ వ్యవహారంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ రాధికా గుప్త, సర్కిల్ కమిషనర్ వాణి రెడ్డి, ఆర్డీఓ నల్ల వెంకట్ రెడ్డి, తహసీల్దార్ యాదగిరి రెడ్డి, హైడ్రా, జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు ఇప్పటికే లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినట్లు వారు తెలిపారు.అయినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సర్వే నంబర్లు 2, 3, 4, 5, 6కు సంబంధించిన రెవెన్యూ, రిజిస్ట్రేషన్, లేఅవుట్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో భౌతిక హద్దులను గుర్తించాలని కోరారు.

**ప్రజలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలి:**
అనుమతులు లేని లేఅవుట్లలో ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేసి పేద, మధ్యతరగతి ప్రజలు భవిష్యత్తులో నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.
సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణమే సమగ్ర విచారణ, క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, అక్రమ లేఅవుట్ కార్యకలాపాలను అడ్డుకోవడంతో పాటు గోకరకుంట చెరువు భూమిని, భూయజమానుల హక్కులను పరిరక్షించాలని దయానంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు.

# ఒక్క అడుగు తప్పితే అంతే..! కట్టకోమ్ముగూడెం జంక్షన్‌లో ప్రజల భయం

**అండర్‌పాస్, సర్వీస్ రోడ్డు కోసం ప్రజల ఆక్రందన**

**ప్రతిరోజూ ప్రాణాలతో చెలగాటం హైవే దాటుతున్న విద్యార్థులులి**

**ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**





**చిలుకూరు, సెప్టెంబర్ 01(మీడియా టుడే)-:**
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని చిలుకూరు మండలం కట్టకోమ్ముగూడెం జంక్షన్ ప్రజలకు యమదారిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిని దాటాలంటే ప్రతి క్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం, గాయాలు సంభవించాయని స్థానికులు పేర్కొంటున్నారు.కట్టకోమ్ముగూడెం జంక్షన్‌ను ఆనుకుని ఉన్న ఈశ్వరరావు వెంచర్ సమీపం నుంచి అండర్‌పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే హైవేను నేరుగా దాటాల్సిన అవసరం లేకుండా పరిసర గ్రామాల ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించవచ్చని స్థానికులు కోరుతున్నారు .బాబు నగర్, కట్టకోమ్ముగూడెం (రామాపురం), నరసింహాపురం, ఆర్లెగూడెం, కొత్త కొండాపురం, పాత కొండాపురం, చేన్నారిగూడెం, ఆచార్యగూడెం తదితర గ్రామాల నుంచి ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రైతులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆటోల్లో హైవే దాటుతున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రజలు అంటున్నారు.జాతీయ రహదారిపై కార్లు, లారీలు, ఇతర భారీ వాహనాలు వేగంగా దూసుకెళ్తుండటంతో రహదారి దాటడం సాహసంగా మారిందని వారు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో తగినంత వెలుతురు లేకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు తెలిపారు. అండర్‌పాస్ నిర్మాణం కోసం పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం హుజూర్‌నగర్ వైపు ఉన్న అండర్‌పాస్ వరకు వాహనాలు సుమారు ఒక కిలోమీటర్ రాంగ్ రూట్‌లో వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా, ఈశ్వరరావు వెంచర్ సమీపం నుంచి అండర్‌పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన కట్టకోమ్ముగూడెం జంక్షన్ సమస్యపై ప్రజాప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు, ప్రాణనష్టం జరగకముందే అండర్‌పాస్ నిర్మాణం లేదా తాత్కాలికంగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అథ్లెటిక్స్ కోచింగ్‌లో ఆరు వారాల జాతీయ స్థాయి శిక్షణ పూర్తి

**రియాజ్ పాషాకు సర్టిఫికెట్ అందజేసిన జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి**

**సెప్టెంబర్ 1 వినోద్ మీడియా టుడే**
కొత్తగూడెం: క్రీడారంగంలో మరింత నైపుణ్యం సాధించి స్థానిక యువ క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించాలనే లక్ష్యంతో కొత్తగూడెం రామవరం ప్రాంతానికి చెందిన అథ్లెటిక్స్ కోచ్ ఎస్.కె. రియాజ్ పాషా జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.భారత క్రీడా సంస్థ ఆధ్వర్యంలో పాటియాలాలోని నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా సంస్థలో నిర్వహించిన ఆరు వారాల క్రీడా శిక్షణ సర్టిఫికెట్ కోర్సు--అథ్లెటిక్స్లో ఆయన పాల్గొని విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారు. ఈ శిక్షణ ద్వారా అథ్లెటిక్స్‌కు సంబంధించిన ఆధునిక కోచింగ్ విధానాలు, క్రీడాకారుల ప్రతిభను గుర్తించే పద్ధతులు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే శిక్షణా విధానాలపై అవగాహన పొందినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామ రెడ్డి రియాజ్ పాషాకు శిక్షణ సర్టిఫికెట్ అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పొందిన శిక్షణను స్థానిక క్రీడాకారుల అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి వారికి సరైన మార్గదర్శకత్వం అందించడం ద్వారా జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.రియాజ్ పాషా సాధించిన ఈ ఘనత పట్ల అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధి



మహీధర్, జాతీయ క్రీడాకారుడు ఎం.డి. బాబ్జి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అథ్లెటిక్స్ రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన శిక్షణా పద్ధతులను నేర్చుకొని వాటిని క్రీడాకారుల అభివృద్ధికి వినియోగించడం ఎంతో అభినందనీయమని వారు పేర్కొన్నారు. రియాజ్ పాషా భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన అథ్లెట్లను తీర్చిదిద్ది జిల్లా క్రీడారంగానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్‌లు డి. మల్లికార్జున్ రావు, సుస్మాబాయి తదితరులు పాల్గొని రియాజ్ పాషాను అభినందించారు.

# రాష్ట్రాన్ని దోచిన దొంగలే ఈ కల్వకుంట్ల బీఆర్ఎస్ ఫ్యామిలీ

**కవిత కార్చే మొసలి కన్నీళ్లను ఇందూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**

**కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలు వింటుంటే 'దొంగే ఇతరులను**

**దొంగ అన్నట్లు.. -పదేళ్లు రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది**

**కవిత వ్యాఖ్యలు హాస్యాస్పదం.. అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు టీఆర్ఎస్‌కు లేదు**

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి**

**నిజామాబాదు సెప్టెంబర్ 01(మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దంపల్లి జ్యోతిలు నిన్న కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.కవిత వ్యాఖ్యలు 'దొంగే దొంగ అన్నట్లు' ఉన్నాయిఈ సందర్భంగా గోపిడి స్రవంతి రెడ్డి మాట్లాడుతూ.. నిన్న కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలు వింటుంటే 'దొంగే దొంగ అన్నట్లు.. ఊరంతా దోచుకున్న వ్యక్తి ఊరి పెద్దకు నీతులు చెప్పినట్లు' ఉందని ఎద్దేవా చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో మాధవ్‌నగర్ ఆర్వోబీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధులు మంజూరు చేయించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించకుండా ఏళ్ల తరబడి జాప్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు.పదేళ్లు రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి గల్లీ స్థాయి కాంట్రాక్టుల వరకు కమీషన్ల ఆరోపణలు ఎదుర్కొన్న మీకు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుంది?" అని ప్రశ్నించారు.ఎంపీ అర్వింద్ చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉందిఏడేళ్లలో ఎంపీ అర్వింద్ ఒక్క రూపాయి తీసుకురాలేదని కవిత మాట్లాడటం పచ్చి అబద్ధం" అని స్రవంతి రెడ్డి మండిపడ్డారు.అమృత్ భారత్ పథకం కింద నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, మాధవ్‌నగర్, మామిడిపల్లి, అడవి మామిడిపల్లి, అర్సపల్లి, జానకంపేట్, ఇందల్వాయి ప్రాంతాల్లో ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, జిల్లా విద్యార్థుల భవిష్యత్తు కోసం రెండు కేంద్రీయ విద్యాలయాలు, రెండు నవోదయ విద్యాలయాలతో పాటు కేంద్రం నుంచి వచ్చిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ల ముందే ఉన్నాయని తెలిపారు."ఇన్ని




అభివృద్ధి పనులు కనిపిస్తున్నా కవితకు ఎందుకు కనిపించడం లేదు?" అని ప్రశ్నించారు.పసుపు బోర్డు రైతుల కల.. రాజకీయ విమర్శలకు బొమ్మ కాదుపసుపు బోర్డు అనేది మెడలో వేసుకునే బోర్డు కాదని, అది నిజామాబాద్ పసుపు రైతులు తరతరాలుగా కన్న కల అని స్రవంతి రెడ్డి అన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో ప్రజలకు తెలుసని, ఇప్పుడు పసుపు బోర్డు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు."లిక్కర్ బాటిళ్ల రేట్లు పెంచడం తెలిసిన వారికి రైతుల చెమట విలువ, పంటకు మద్దతు ధర విలువ ఎలా తెలుస్తుంది?"లి అని ఘాటుగా విమర్శించారు.అధికారం కోల్పోయిన తర్వాత ఫ్రస్ట్రేషన్‌తో కవిత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. కొత్త రాజకీయ వేదికలు ఏర్పాటు చేసుకున్నంత మాత్రాన గతంలో ఎదుర్కొన్న ఆరోపణల నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఇందూరు ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టమైందని పేర్కొన్నారు.కవితకు ప్రజలే సమాధానం చెబుతారు: దంపల్లి జ్యోతిఈ సందర్భంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దంపల్లి జ్యోతి మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసమే కవిత 'పాంచజన్యం' పేరుతో సభ నిర్వహించి రాజకీయ నాటకాలు ఆడారని విమర్శించారు."ఇందూరు కోడలినని చెప్పుకునే కవిత.. ప్రజలతో నిజమైన అనుబంధం ఉంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించాలి" అని అన్నారు.కవిత కార్చే మొసలి కన్నీళ్లను ఇందూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు."ఇందూరు గడ్డ బీజేపీకి కంచుకోట. ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి. మా ఎంపీపై మరోసారి అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని దంపల్లి జ్యోతి హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు చింత ప్రసన్న రెడ్డి, ఇప్పకాయల సుమిత్ర దేవి, పులగం వైష్ణవి, కల్పే అర్చన, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వనిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం, సెప్టెంబర్ 2, 2026

## మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలి**

**మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(మీడియా టుడే)**

రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో మల్లంపల్లి మండలంలోని మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికను నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాకిటి రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, డాక్టర్ హెల్త్ వింగ్ చైర్మన్ ఆనందపు రవిబాబు, డీసీసీ కార్యవర్గ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టిరెడ్డి రామిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాగితౌజ్ దేవేంద్రచారి, మల్లంపల్లి యూత్ టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల అనిల్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి సాంబయ్యతో పాటు చందరాము, రాము, జోషి, జింక వేణు, కూచిన సురేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పొనుగంటి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఐత బద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కావటి కుమార్, సహాయ కార్యదర్శిగా గుండ రాజు, కోశాధికారిగా కూచన రమేష్ ఎన్నికయ్యారు. అలాగే గ్రామ కమిటీ సభ్యులుగా గూడెపు కరుణాకర్, మాచర్ల చంద్రమౌళి, గూడపు శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి ఐలయ్య, పరికిపండ్ల సదానందం, కొంగ రమేష్, గుర్రాల ప్రశాంత్, భాషబోయిన సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సాధించేలా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మట్టి వినాయక విగ్రహం

**- సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మహేందర్ అందజేత**

**- పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు**



**ఉప్పల్, సెప్టెంబర్ 1 (మీడియా టుడే ప్రతినిధి):**

వినాయక చవితిని పురస్కరించుకుని సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మహేందర్ మట్టి వినాయక విగ్రహాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా సంప్రదాయాలను కొనసాగించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు దోహదపడుతుందని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

## ఎస్ ఐ ఆర్ ఫామ్స్ 9వ తారీకు వరకు బిఎల్ఓ లకు అందజేయగలరు

**మహమ్మద్ జమీరోద్దీన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 01: రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండలం విజ్ఞాన వర్ధిని ఐటిఐ నందు ఎస్ ఐ ఆర్ ఫామ్స్ నోటీసు వచ్చిన వారికి అందజేసిన రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్ వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఫామ్స్ నింపి అందులో ఈయబడిన ఏదైనా గుర్తింపుకు సంబంధించినది జిరాక్స్ కాపీ జతచేసి ఈనెల తొమ్మిదవ తేదీ వరకు బి ఎల్ ఓ లకు అందజేయగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్,మహమ్మద్ కరీం,ఎండి మన్నాన్,అక్కనేపల్లి జయకృష్ణ, తావ సంతోష్,ఎం కె. రాహుల్,నంగునూరు విజయ్,బి ఎల్ ఓ లు కవిత,పుష్ప పాల్గొన్నారు.

## మెరుగైన భూగర్భ డ్రైనేజీతో మల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**బ్రహ్మపురి కాలనీలో రూ.20 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**స్థానిక మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం**

**మల్లాపూర్, సెప్టెంబర్ 1 (మీడియా టుడే ప్రతినిధి)**



: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మెరుగైన మౌలిక వసతులు కల్పించి మల్లాపూర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కట్టుకోలేని లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు ఇప్పించే బాధ్యత మంత్రి జూపల్లి కృష్ణారావుదే. !

**బొల్లి కురుమయ్య -బిఎస్పి కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు**

**చిన్నంబావి మీడియాటుడే న్యూస్ సెప్టెంబర్ 1**



ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని వారికి బ్యాంకుల ద్వారా రుణాలుఇప్పించండి అని మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడటం సిగ్గుచేటని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇళ్లు కట్టించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరిగి రుణాలు తెచ్చుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. “మీరు అధికారంలో ఉన్న మంత్రి. ఒక్క ఆదేశంతో సంబంధిత బ్యాంకు మేనేజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చి అర్హులైన లబ్ధిదారులకు రుణాలు ఇప్పించే అవకాశం మీకు లేదా?” అని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి, బ్యాంకు రుణాలు తెచ్చుకోవాలని చెప్పడం ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారా? అని బొల్లి కురుమయ్య ప్రశ్నించారు. మంత్రి మాటలు చెప్పడం కాకుండా, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రుణాలు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “అధికారం మీ చేతుల్లో ఉన్నప్పుడు సమస్యను పరిష్కరించకుండా ప్రజలపై బాధ్యత నెట్టడం ఎందుకు? ప్రజలను మభ్యపెట్టే మాటలు కాకుండా, చేతల్లోచూపించండి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ పార్టీ, ప్రజల తరపున పోరాడుతుంది” అని బొల్లి కురుమయ్య స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**విద్యార్థుల భద్రత, సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి**

**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 01 న్యూస్**



బాలాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని బాలాపూర్ మండల ప్రభుత్వ పాఠశాలల సాధన కమిటీ డిమాండ్ చేసింది. కమిటీ ప్రతినిధులు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. బడంగ్‌పేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఫిల్టర్ పనిచేయక ˇపోవడంతో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదని ప్రతినిధులు తెలిపారు. లెనిన్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సరైన గేటు లేకపోవడంతో విద్యార్థుల భద్రతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలని వారు కోరారు. అదేవిధంగా జిల్లెలగూడ పరిధిలోని కలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఫిల్టర్ లేకపోవడం, మరుగుదొడ్లు మరమ్మతులకు గురికావడం, పాఠశాల నేమ్‌బోర్డు లేకపోవడం, సీసీ కెమెరాలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. పాఠశాల భవనం పైకప్పు దెబ్బతిని పెచ్చులు ఊడిపడే పరిస్థితి ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాలాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు. పాఠశాలల సంరక్షణకు వాచ్‌మెన్లను నియమించడంతో పాటు పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షితమైన పాఠశాల భవనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అదనపు డైరెక్టర్ పూర్ణచందర్ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల ప్రభుత్వ పాఠశాలల సాధన కమిటీ సభ్యులు అమృత్ నాయుడు, పద్మశ్రీ, మారబోయిన నరేందర్, వెంకటస్వామి, కండ్లపల్లి నరేందర్, కొల్లూర్ భీమేష్, సూర్ణగంటి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు శాపంగా మారనున్న జీవో 97ను రద్దు చేయాలి

**పేద విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది:**

**బీఆర్ఎస్ యువజన విభాగం**



**ములుగు జిల్లా సెప్టెంబర్ 1 (మీడియా టుడే)**

పాలిటెక్నిక్ కళాశాలల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం జీవో 97ను తీసుకొచ్చిందని ఆరోపించారు. పాలిటెక్నిక్, ఐటీఐ వంటి సాంకేతిక విద్యా కోర్సులను పేద విద్యార్థులకు దూరం చేసే ప్రమాదం ఉందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. జీవో 97ను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారిపై అణచివేత ధోరణి అవలంబించడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి ఆందోళనలను అణచివేయడం దుర్మార్గమని విమర్శించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో కొనసాగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాల విషయంలో అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించాలని కోరారు. జీవో నంబర్ 97లోని పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం పునరాలోచించి, విద్యార్థులకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వారి పోరాటానికి బీఆర్ఎస్ యువజన విభాగం పూర్తి మద్దతుగా నిలుస్తుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మొర్రి రాజు యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి వార్డు మెంబర్ ఎండీ పాషా, యువజన నాయకులు కుక్కల సంపత్, ఎస్.కె. అంకుస్ పాషా, నరేష్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును చెక్ చేసుకోవాలి

**పాలేరునియోజకవర్గ కాంగ్రెస్**

**పార్టీబి బ్లాక్ అధ్యక్షుడు జెర్రీ పోతుల సత్యనారాయణ**

**నేలకొండపల్లి సెప్టెంబర్ 1మీడియా టుడే**



పాలేరు నియోజకవర్గ పరిధిలోప్రతి ఒక్కరు బాధ్యత గా తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు జెర్రి పోతుల సత్యనారాయణ. ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ గురించి ఆయన ఓటర్ల జాబితా లో అధికారులు జాగ్రత్తగా తప్పులు లేకుండా సిద్ధం చేయాలని సూచించారు.

## ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-?కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



**?తానూర్, సెప్టెంబర్ 01()**

: పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్యను అందించినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం తానూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించి, పిచ్చిమొక్కలను తొలగించి ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.?పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు 100% ఉండేలా చూడాలన్నారు. పదో తరగతి సిలబస్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి, బోర్డుపై గణిత లెక్కలు రాయించి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులకు పెన్నులను బహుమతిగా అందించి అభినందించారు.?ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎల్ బాధితులకు అండగా ఉంటాం

**: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-?మొగిలి గ్రామంలో భూ బాధిత రైతులతో సమావేశం**



**?తానూర్, సెప్టెంబర్ 01():**

పీఏసీఎల్ భూ బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భరోసా ఇచ్చారు, తానూర్ మండల పరిధిలోని మొగిలి గ్రామంలోని విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పీఏసీఎల్ (పెరల్స్) భూ బాధిత రైతులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు, బాధితుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు, జీపీవోల ద్వారా సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు,?అవసరమైతే సమగ్ర సర్వే నిర్వహించి, గ్రామసభలు ఏర్పాటు చేసి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రైతులకు స్పష్టం చేశారు,అలాగే గ్రామంలోని రోడ్ల మరమ్మతులపై వచ్చిన వినతులకు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు,అనంతరం శ్రీ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,?ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష - దర్శన్, ఉపసర్పంచ్ నితిన్ మరియు స్థానిక అధికారులు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సారూ... జరా నన్ను పట్టించుకోరు !

**నర్సంపేట మల్లంపల్లి రోడ్డులో ఓపెన్ జిమ్ పరికరాలు**

**మరమ్మతులకు నోచుకోక వాకర్ల ఆవేదన**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 1(మీడియా టుడే న్యూస్ )**



నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు చాలావరకు పని చేయకుండా నిరుపయోగంగా మారడంతో వాకర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, వ్యాయామం కోసం ఏర్పాటు చేసిన పరికరాలు సరైన నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పలు జిమ్ పరికరాలు దెబ్బతిని పనిచేయకపోయినా సంబంధిత అధికారులు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని వాకర్స్ సభ్యుడు సీసీటీవీ క్రాంతి ఆవేదన వ్యక్తం చేశారు. “సారూ... జరా నన్ను పట్టించుకోరు” అంటూ ఓపెన్ జిమ్ పరికరాల పరిస్థితిని అధికారులు గమనించి, వెంటనే మరమ్మతులు చేపట్టి వాకర్లకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

## సెప్టెంబర్ 2న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిలిపివేత**

**రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా స్తంభాల మార్పిడి**

**చిల్కానగర్, సెప్టెంబర్ 1 (మీడియా టుడే ప్రతినిధి):**
రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను టవర్లపైకి మార్చే పనుల కారణంగా సెప్టెంబర్ 2న ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సాయిదుర్గానగర్, బయ్యన్నగూడ, గణేష్‌నగర్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రధాన రహదారి ప్రాంతాల్లో సరఫరా నిలిచిపోనుంది.వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని, విద్యుత్ శాఖకు సహకరించాలని చిల్కానగర్ ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి కోరారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే

**నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడి హేయమైన చర్యలి**



**సూర్యాపేట / హుజుర్ నగర్ (మీడియా టుడే) సెప్టెంబర్ 01.**
దాడులు చేస్తే బీజేపీ కార్యకర్త భయపడడు, రెట్టింపు శక్తితో తిరిగి వస్తాడు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల నివాసం పై జరిగిన దాడిని ఈరోజు జరిగిన పత్రిక సమావేశంలో హుజుర్‌నగర్ పట్టణ బీజేపీ శాఖ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కొంతమంది దాడులు, బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సింది విధానాలతో కానీ, దాడులతో కాదని ఆయన అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం అంటే కేవలం ఒక పార్టీ కార్యాలయంపై దాడి చేయడం కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజకీయ స్వేచ్ఛపై, రాజ్యాంగ విలువలపై దాడి అని పేర్కొన్నారు. అదేవిధంగా నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడి చేయడం మరింత తీవ్రమైన విషయమని, రాజకీయ నాయకుల కుటుంబాల భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.దాడులతో బీజేపీని అణచివేయాలని చూస్తే అది పగటి కలే. ఒక్క కార్యకర్తను బెదిరిస్తే వందలాది మంది కార్యకర్తలు ప్రజల మధ్యకు వస్తారు. బీజేపీ భయపడే పార్టీ కాదు, ప్రజల కోసం పోరాడే పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను భౌతికంగా అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని, ఇలాంటి ఘటనలను ప్రభుత్వం ఉపేక్షిస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరగకుండా ప్రభుత్వం తక్షణమే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. దాడులు, బెదిరింపులతో బీజేపీ గొంతును మూయించలేరు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, చుక్క హరీష్, సతి బలవంత్ సింగ్ తదితరలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీకొండ సారంగపాణి జానపద సంగీతాన్నీ పాఠ్యాంశాల్లో చేర్చాలని.ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి విజ్ఞప్తి.

**సిని గేయ రచయిత గాయకులు తెల్లం మురళి మధు.**

**మరుగున పడిన జానపద సంపదను కాపాడేందుకు**

**యువ కళాకారులను ప్రోత్సాహించండి**

**టివి,రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్.**



**చిగురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే, సెప్టెంబర్ 01**
: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందరి హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న అమర గాయకుడు వరంగల్ కు చెందిన స్వర్గీయ దీకొండ సారంగపాణి స్మారకార్థం 24వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ కు చెందిన టివి రెడియో జానపద గాయకులు దీకొండ సారంగపాణి ఏకలవ్య శిష్యులు గడిపె మల్లేశ్ ఆధ్వర్యంలో కళాకారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిని గేయ రచయిత సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు మాట్లాడుతూ మధురమైన గొంతుతో జానపద సంగీతం సేవతో ప్రజలందరి హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న అమర గాయకుడు స్వర్గీయ దీకొండ సారంగపాణి భౌతికంగా మన మధ్యలేక పోయినా ఆయన జ్ఞాపకాలు సారంగపాణి అందించిన జానపద సంగీతం పాటలు సాహిత్యం ఎప్పటికీ అజరామరమే నని తెలంగాణ కు చెందిన డి.దేవవ్రత్,దీకొండ సారంగపాణి, కునమల్ల శంకర్,చుక్క సత్తయ్య,మిద్దే రాములు అందించిన జానపద సంపదను చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్తు తరాలకు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కృషి చేయాలని మురళి మధు విజ్ఞప్తి చేశారు. సారంగపాణి జ్ఞాపకాలు నేమరు వేసుకుంటు సారంగపాణి హత్మకు శాంతి చేకూరాలనే ఉద్దేశంతో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,బ్రేడ్ పంపిణీ చేశారు. సారంగపాణి సంగీత ప్రపంచానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన జ్ఞాపకార్థం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జానపద సంపదను కాపాడేందుకు నేటి యువ కళాకారులు ముందుకు రావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరుగున పడిన జానపద కళారూపాలను కాపాడేందుకు కృషి చేస్తు నూతన కళాకారులను ప్రోత్సహించాలని గడిపె మల్లేశ్ కోరారు.ఈకార్య క్రమంలో ఆసుపత్రి డాక్టర్ కొండి సప్తరుషి, గాయకులు కళాకారులు ఎర్రమరాజు దేవరాజు, బస్వపత్రి లక్ష్మయ్య, గొల్లపల్లివినోద్, గద్దసంపత్, పిట్టల మధు,పోన్నాలఅశోక్, గొవర్దనగిరి చంద్రమౌళి చింతల రామచంద్రం,కళా పోషకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం

**పాత పెన్షన్ విధానాన్ని సాధించేవరకు ఉద్యోగుల పోరాటం ఆగదు**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 01:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం మంగళవారం రోజు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిపిఎస్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తీకరించారు. ఈ సందర్భంగా సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని మళ్లీ పునరుద్ధరించాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానాన్ని సాధించేంతవరకు ఉద్యోగుల పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.సునీత,ఎం.అనిత, డాక్టర్ డి.కిషన్,డాక్టర్ పి. బ్రహ్మం,డాక్టర్ రాచమళ్ళ శ్రీను,ఎం.కరుణాకర్ రెడ్డి, ఫయాజ్, షరీఫ్,బసవయ్య,శ్రీదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

**ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం**

**బడే నాగజ్యోతి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**ములుగు సెప్టెంబర్ 01 (మీడియా టుడే)**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపు మేరకు ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై పత్రిక సమావేశం నిర్వహించారు. ములుగులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఎదురైన ఇబ్బందులు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ములుగు నియోజకవర్గంలో భారీ ఫ్లెక్సీలతో వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏమిటి? ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో ఎన్ని అమలు చేశారు? అనే ప్రశ్నలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో చోటుచేసుకున్న ముఖ్యమైన వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ హామీలు, వాటి అమలు పరిస్థితిని ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం రేపు భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రచారానికి పరిమితం కాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజలకు వివరిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.ములుగు నియోజకవర్గంలో నిర్వహించబోయే ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనలని అన్నారు, బడే నాగజ్యోతి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకునే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవిందా నాయక్, ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్ , జిల్లా సీనియర్ నాయకులు అన్ని మండల పార్టీ మాజీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, దీ=ూ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 01 న్యూస్**
రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే లికిచ్చన్న లక్ష్మారెడ్డి (ఖూ=)లితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్లు ఖూ= తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సెప్టెంబర్ 8 మంత్రి సీతక్క గారితో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ములుగు సెప్టెంబర్ 1 ( మీడియా టుడే)**
నాయి బ్రాహ్మణ సోదరులందరూ ములుగు జిల్లా నుండి ప్రతి గ్రామ,మండలాల నుండి అధిక మొత్తంలో జిల్లా ఎన్నికలలో పాల్గొని జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ సందర్భంగా కల్యాణ కట్టల రాష్ట్ర అధ్యక్షులు అన్నశీ మోహన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సోదరులందరూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నందున మరియు మన హక్కుల సాధన కోసం యువతతో కూడుకున్న జిల్లా కమిటీ నీ వేసుకొని ముందుకు వెళ్లాలని కోరడమైనది. అదేవిధంగా జిల్లా కమిటీని కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో మండలాల నుండి రాకుండా చేసే ప్రయత్నం చేస్తున్న ప్రయత్నాన్ని ముక్త కంఠంతో వారిని సరైన సమాధానం చెబుతూ జిల్లా ఎన్నికకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, వేణు, కుమారస్వామి, శ్రీకాంత్, తిరుపతి, ప్రభాకర్, నరసయ్య, నవీన్, రఘువీర్, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగినది

## దోరకుంటలో ఓటర్ల వివరాలు పరిశీలన



**కోదాడ, సెప్టెంబర్ 01 (మీడియా టుడే)–:**
కోదాడ మండల పరిధిలో దోరకుంట గ్రామపంచాయతీలో ఓటర్ల సమగ్ర సవరణ లో భాగంగా గ్రామంలో నోటీసులు ఇచ్చిన 68 మందికి ఆన్లైన్ ద్వారా నివాస ధ్రువపత్రాలను ఆర్టీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సంతోష్ కిరణ్ పరిశీలించారు. నివాస ధ్రువ పత్రాలు పాన్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ కరెంట్ బిల్లు ఉపాధి హామీ పథకం కార్డు ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఓటర్లకు , బి ఎల్ ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు వార్డు మెంబర్ పాలడుగు జాను, కొమ్మగాని పాపయ్య పత్తిపాక వెంకటేశ్వర్లు నాగేంద్రబాబు సైదులు బిఎల్వోలు కృష్ణవేణి అరుణ ఆదిలక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పాలన చేతకాక భౌతిక దాడులే కాంగ్రెస్‌కు దిక్కా

**బీజేపీ కార్యాలయంపై దాడి కాంగ్రెస్ అసహనానికి పరాకాష్ట:తుమ్మల మురళీధర్ రెడ్డి**




**మీడియా టుడే,సెప్టెంబరు01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం మంగళవారం రోజు మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముశిపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి నలుపు రంగు పూయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ముశిపట్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ సొంత పార్టీలో సొంత నాయకుల మధ్య పంచాయతీలు, అంతర్గత కుమ్ములాటలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ కార్యాలయంపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.తమ ఇంటి పంచాయతీలను తామే పరిష్కరించుకోవాల్సింది పోయి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీజేపీ కార్యాలయంపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అసహనానికి, అవివేకానికి పరాకాష్ట అని తుమ్మల మురళీధర్ రెడ్డి విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షంపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దాడులతో బీజేపీని భయపెట్టలేరని, ప్రజా సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని స్పష్టం చేశారు. బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి, ఇటికాల పాండురంగాచారి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ జలసిరి కార్యక్రమం పై అవగాహన ర్యాలీ



**చిలుకూరు :-సెప్టెంబర్ 1 (మీడియా టుడే )**
ప్రజా క్రాంతి సూర్యాపేట జిల్లా తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలుకూరు గ్రామంలోని రైతులతో, గ్రామ ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సీఈఓ శిరీష గ్రామపంచాయతీ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూనీటి యొక్క ఆవశ్యకతను ఎల్నినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరత గురించి, అలాగే నీటిని ఎలా పొదుపు చేయాలి? ఎలా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలనే అవగాహన కల్పించారు ప్రభుత్వం ప్రతి ఇంటికి ఇంకుడు గుంటలు, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు, వాటర్ రీఛార్జ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏ పీ ఓ నిర్మల , పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్ , గ్రామపంచాయతీ పాలకవర్గం , వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## మాజీ ఎంపిటిసి రచ్చ కావ్యశ్రీని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, సెప్టెంబరు01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రచ్చ కావ్యశ్రీ వైరల్ ఫీవర్ కి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ మంగళవారం రోజు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించినారు. విరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



**మీడియా టుడే, సెప్టెంబరు0/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజు బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ ఎలగల వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజు దాడి జరిగిన రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం జరిగింది మరియు అలాగే సోమవారం రోజు నల్గొండ జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి ఫర్నిచర్, కుర్చీలు పగలగొట్టడం జరిగింది దానికి ఆ దాడికి నిరసనగా మంగళవారం రోజు బిజెపి ఆలేరు రైల్వే స్టేషన్ ముందు ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు రాహుల్ గాంధీ మరియు సీఎం రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. వెంటనే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు కౌన్సిలర్ పాషికంటి సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం రాజుగౌడ్ , సుదగాని రాజు, కటిక వెంకటేష్,కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ తునికి దశరథ, ఉపాధ్యక్షుడు బందేల సుభాష్, కన్వీనర్ కంతుల శంకర్, మండల కార్యదర్శి అమరేందర్,కొల్లూరు శ్రీనివాస్, బడుగు జాంగిర్, సముద్రల శ్రీనివాస్,బూత్ అధ్యక్షుడు గుర్రం నరసింహులు, పేరప్ ఆనంద్,బీజేవైఎం జిల్లా నాయకులు శాంతి రెడ్డి,బందేల విష్ణు, కాంద్ర శీను, ప్యారపూ శివ, శ్రావణ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన



**మీడియా టుడే, సెప్టెంబరు01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మంగళవారం రోజు ఆలేరు మండల ఉద్యోగుల జేఏసీ తరపున నిరసన తెలిపి ఎమ్మార్ ఆఫీసులో గ్రామ పరిపాలనాధికారి సత్తిరెడ్డికి వినతి పత్రం అందచేసిన స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేంద్రస్వామి,రిటైర్డ్ ఉద్యోగుల తరపున పూల నాగయ్య, మాజీ డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు మరియు గుండు జగన్ పాల్గొన్నారు.ప్రభుత్వం మాట నిలబెట్టుకొని సిపీఎస్ రద్దు చేయాలని త్వరలో బాకీ పడ్డ డీఏలు కలిపి తెలంగాణ 2వ పిఆర్సీని ప్రకటించాలని తెలియచేశారు.

## సక్కుబాయి పార్థివదేహనీకి నివాళులు అర్పించిన సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ తౌర్ర విష్ణు



**మీడియా టుడే, సెప్టెంబరు01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఉపేంద్ర తల్లి సక్కుబాయి మృతి చెందారు . మరణ వార్తను తెలుసుకొని మృతురాలు సక్కుబాయి పార్థివ దేహానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా తౌర్ర విష్ణు మాట్లాడుతూ రిటైర్డ్ అంగన్వాడీ ఉద్యోగి సక్కుబాయి మరణ వార్త తెలియగానే చాలా దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు . వారు అంగన్వాడీ కేంద్రానికి అందించిన సేవలను కొనియాడారు . వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ఉపాధ్యాయులు , మృతురాలి కుటుంబ సభ్యులు , విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యలపై సెప్టెంబరు02నుంచి బీఆర్ఎస్ పోరుబాట

### కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గాలికొదిలేసింది -ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, సెప్టెంబరు01/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు వెయ్యి రోజులు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు భిక్షమయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలకు రూ.2,500 ఏమైంది? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందజేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని భిక్షమయ్య గౌడ్ అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతుబంధు విషయంలో కూడా స్పష్టత లేకుండా రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు.రైతులకు అవసరమైన సమయంలో రైతుబంధు అందడం లేదని, రైతు బీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మరోవైపు యూరియా, డీఏపీ కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ఎరువుల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.రైతు కూలీలకు రూ.12,500 హామీ ఎక్కడ?రైతు కూలీలకు రూ.12,500 ఆరు నెలలకోసారి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని భిక్షమయ్య గౌడ్ ప్రశ్నించారు. పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు, బీసీలు, మహిళలు, రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్‌ను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 13 ఏళ్ల పాటు నిరంతరం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భిక్షమయ్య గౌడ్ అన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.ప్రజల తరఫున బీఆర్ఎస్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని భిక్షమయ్య గౌడ్ అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రంఆలేరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించాల్సి ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ ఎత్తిపోతల ద్వారా రైతులకు నీటిని అందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.కాళేశ్వరం నీళ్లు ఆలేరు ప్రాంతానికి వస్తే రైతులు లబ్ధి పొందుతారని, అయితే రాజకీయ కారణాలతో ప్రాజెక్టు నీటిని వినియోగించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దేవాదుల కాల్వల ద్వారా కూడా పూర్తి స్థాయిలో నీటిని అందించకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.వర్షాలు సకాలంలో లేక, సాగునీరు అందక రైతులు నారుమళ్లు ఎండిపోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడంతో పాటు పెండింగ్ సాగునీటి పనులను పూర్తి చేసి ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని భిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రోడ్లు, సాగునీరు, రైతుల సమస్యలు, ఎరువుల కొరత తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని భిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు.

# భువనగిరిలో "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" ఘన ముగింపు

### నిజ జీవిత కథలకు సినిమాటిక్

### ఫ్రేమ్..ఏంఎస్ఎంఈ ర్యాంప్ ముగింపు కార్యక్రమంలో ప్రముఖుల సందేశాలు

**మీడియా టుడే, సెప్టెంబరు01 ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
వ్యవస్థాపకుల విజయాలు, పోరాటాలు, ఆవిష్కరణలు మరియు స్ఫూర్తిదాయక ప్రయాణాలను గుర్తించి, వాటిని సినిమాటిక్ కథలుగా ప్రజల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహించిన "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" కార్యక్రమానికి ఏం.ఎస్.ఏం.ఈ ర్యాంప్ పథకం కింద భువనగిరిలో ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. సినిమాటిక్ ఎక్స్పో, సినికా క్రియేటివ్ కౌన్సిల్ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంఎస్ఎంఈ, జిల్లా ఈడీసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పద్మశ్రీ చింతకింది మల్లేశం,ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ ,జాయింట్ డైరెక్టర్ మరియు జనరల్ మేనేజర్ పి. రవీందర్,ప్రముఖ ఛాయాగ్రాహకుడు మరియు సినికా క్రియేటివ్ కౌన్సిల్ డైరెక్టర్ పి. జి. విందా లీడ్ బ్యాంక్ మేనేజరు వీరన్న , ఈడీసీ మేనేజరు కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. మల్లేశం జీవితం – నిజమైన వ్యవస్థాపక స్ఫూర్తి: పద్మశ్రీ చింతకింది మల్లేశం తన జీవిత ప్రయాణం ద్వారా ఆవిష్కరణ, పట్టుదల మరియు గ్రామీణ వ్యవస్థాపకతకు గొప్ప ఉదాహరణగా నిలిచారు. సాధారణ సమస్యను గుర్తించి, దానికి పరిష్కారం కనుగొనే ఆలోచన ఒక ఆవిష్కరణగా ఎలా మారుతుంది, ఆ ఆవిష్కరణ సమాజంలో ఎలా మార్పు తీసుకురాగలదో ఆయన అనుభవాలను పద్మశ్రీ మల్లేశం యువతతో పంచుకున్నారు. ఆయన జీవిత ప్రయాణం ఆధారంగా రూపొందిన "మల్లేశం" చిత్రం ఒక నిజమైన వ్యవస్థాపకుడి కథను సినిమాటిక్ ప్రపంచానికి తీసుకువెళ్లిన ప్రత్యేక ఉదాహరణగా నిలిచిందని కార్యక్రమంలో పేర్కొన్నారు. నిజ జీవిత కథలకు సినిమా మరింత బలం ఇస్తుంది – ఇంద్రగంటి మోహన్ కృష్ణ.ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి విజయవంతమైన వ్యవస్థాపకుడి వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంటుందని తెలిపారు. ఒక కథను ప్రేక్షకులకు చేరేలా చేయడంలో కథనం, పాత్రలు, భావోద్వేగాలు మరియు దర్శకుడి దృష్టి కీలకమని వివరించారు. స్థానికంగా ఉన్న చిన్న కథలు కూడా సరైన కథనం, సృజనాత్మకత మరియు విజువల్ ప్రెజెంటేషన్‌తో ప్రపంచ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునే కథలుగా మారగలవని పేర్కొన్నారు. యువత తమ చుట్టూ ఉన్న నిజ జీవిత కథలను గమనించి, వాటిని సృజనాత్మకంగా డాక్యుమెంట్ చేసి ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. క్రియేటివ్ రంగాలు -- కొత్త వ్యాపార అవకాశాలు: జనరల్ మేనేజర్ పి. రవీందర్ మాట్లాడుతూ క్రియేటివ్ రంగాలను వ్యవస్థాపకతతో అనుసంధానం చేయడం ద్వారా యువతకు కొత్త తరహా ఉపాధి మరియు వ్యాపార అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. సృజనాత్మక ఆలోచనలను కేవలం కళారూపాలుగా కాకుండా, స్థిరమైన వ్యాపార నమూనాలు మరియు ఎంఎస్ఎంఈ అవకాశాలుగా అభివృద్ధి చేసుకునే దిశగా యువత ఆలోచించాలని సూచించారు.పి. జి. విందా -- కథను దృశ్యంగా ఆవిష్కరించే కళ సినికా క్రియేటర్స్ కౌన్సిల్ డైరెక్టsY(Cinica Creators Council Director)పి. జి. విందా మాట్లాడుతూ ఒక కథను ప్రేక్షకులు కేవలం వినడమే కాకుండా అనుభూతి చెందేలా చేయడంలో విజువల్స్ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. కెమెరా యాంగిల్స్, లైటింగ్, ఫ్రేమింగ్ మరియు విజువల్ కంపోజిషన్ ద్వారా కథలోని భావోద్వేగాలను ప్రేక్షకులకు ఎలా చేరవేయవచ్చో యువతకు వివరించారు. ఫిల్మ్‌మేకింగ్‌పై ఆసక్తి ఉన్న యువత సాంకేతిక నైపుణ్యాలతో పాటు కథను అర్థం చేసుకునే మరియు చెప్పే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు.పంజా శ్రావణ్ --పెసిలిటేటర్( Facilitator)గా కీలక సమన్వయం కార్యక్రమంలో సినికా క్రియేటర్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టoY(Cinica Creators Council Executive Director)పంజా శ్రావణ్ పెసిలిటేటర్(Facilitator)గా కీలక పాత్ర పోషించారు. సినిమాటికా ఎక్స్పో (Cinematica Expo) మరియు సినికా క్రియేటర్స్ కౌన్సిల్(Cinica Creators Council)ÔásÁ]న కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు, వ్యవస్థాపకులు, యువత మరియు క్రియేటివ్ ప్రొఫెషనల్స్ మధ్య సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని ముందుకు



నడిపించారు. వ్యవస్థాపకత, ఆవిష్కరణ, సినిమా, స్టోరీటెల్లింగ్ మరియు క్రియేటివ్ కెరీర్స్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి,నిజ జీవిత విజయగాథలను సినిమాటిక్ కథలుగా మలచే అవకాశాలపై చర్చకు వేదిక కల్పించారు. "ప్రతి విజయానికి వెనుక ఒక కథ ఉంటుంది. ఆ కథను గుర్తించి, దానికి సరైన ఫ్రేమ్ ఇస్తే అది మరెంతో మందికి స్ఫూర్తిగా మారుతుంది" అనే ఆలోచనతో "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" కార్యక్రమం ద్వారా స్థానిక కథలకు సినిమాటిక్ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ తెలిపారు. ఆర్ఎఎంపి(=ూవీూ)పథకం కింద నిర్వహించిన "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" కార్యక్రమం ద్వారా స్థానిక వ్యవస్థాపకతను క్రియేటివ్ ఇండస్ట్రీస్‌తో అనుసంధానం చేయడం యువతలో సృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించడం మరియు స్థానిక విజయ గాథలను విస్తృత గుర్తింపు కల్పించడం జరిగిందని ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి మరియు జనగామ జిల్లాల యువత, వ్యవస్థాపకులు మరియు క్రియేటివ్ కమ్యూనిటీకి కొత్త అవకాశాలను పరిచయం చేస్తూ,ఆర్ఎఎంపి(=ూవీూ) ప్రయాణానికి ఒక స్ఫూర్తిదాయక ముగింపుగా నిలిచిందనీ జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ , జనగామ సతీష్ , ఫిలిప్ రెండు జిల్లాల నుండి సామాజిక మాధ్యమాల ఇన్ఫ్లుయెన్సర్లుఇన్నోవేటర్లు,మరియు యువత,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### నీలం పద్మ వెంకటస్వామి

**మీడియా టుడే, సెప్టెంబరు01/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
రాజ్యాంగ విలువలను తీవ్రంగా అవమానించిన వారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పనిచేస్తున్న ఉత్తరాఖండ్ పోలీసులు హల్ద్వానీ సిటీ కోత్వాలి పోలీస్ స్టేషన్లో రాహుల్ గాంధీపై పెట్టిన కేసు ఒకింత దిగ్భ్రాంతికరంగా ఉందని ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఖండించారు. ఏఐఎంసి, టీఎంసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క ఆదేశాల మేరకు మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా వినాయక చౌరస్తా అంబేద్కర్ స్టాచ్ దగ్గర జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన రాలిని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ నిర్వహించారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీపైన పెట్టిన అక్రమ కేసును వెంటనే తొలగించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కుల ఆధారిత వివక్షక దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం చేసిన వారిని అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం చూస్తుందని ఆమె అన్నారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హల్ద్వానీ ర్యాలీ వేదిక వద్ద బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు జరిపిన అత్యంత హేయమైన కులతత్వ శుద్ధికరణ ఆచారంకు ప్రత్యక్ష కొనసాగింపుగా లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఒక పత్రిక సమావేశంలో ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై కులవివక్ష, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు. ఉత్తరాఖండ్లో గంగాజలంతో శుద్ధి చేసిన బిజెపి కార్యకర్తలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని, మహిళా కాంగ్రెస్ డిమాండ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి వాణి, స్టేట్ సెక్రటరీ పావని కవిత, బ్లాక్ అధ్యక్షురాలు సుధారాణి, సరూప రాణి, సంగీత మండల అధ్యక్షులు, రజిత,కె లత, మమత దీప, ఝాన్సీ రేణుకా, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత, పిసిసి డెలికేట్ తంగెనపల్లి రవి, సేవాదళ్ పిట్టల బాలరాజు, రవి,కాలే నరసింహ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, సెప్టెంబర్ 2, 2026

## అనారోగ్యంతో బాధపడుతున్న ర్యాకల రాజును పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**మీడియా టుడే, సెప్టెంబరు01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ర్యాకల రాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి,పట్టణ యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

## రామన్నపేట లేబర్ కార్యాలయంలో పెండింగ్ క్లైములను పూర్తి చేయాలి

**అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు శాపం**

**ఈ నెల 10న పూర్తి చేయకపోతే సహాయ కార్మిక కార్యాలయాన్ని**

**ముట్టడిస్తాం గొరిగే సోములు**




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 01:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలంలో గత రెండున్నర సంవత్సరాలుగా రామన్నపేట సహాయ కార్మిక కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న క్లైములను వెంటనే పూర్తి చేసి కార్మికులకు న్యాయం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొరిగే సోములు డిమాండ్ చేశారు.మంగళవారం రామన్నపేటలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు తమ సంక్షేమం కోసం ప్రభుత్వానికి చెల్లిస్తున్న సంక్షేమ నిధుల నుంచి అందాల్సిన పథకాల ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ,అనేక క్లైములు రామన్నపేట సహాయ కార్మిక కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.గత రెండున్నర సంవత్సరాలుగా కార్మికుల వివాహాలు,ప్రసూతి, ప్రమాదాలు,మరణాలు, విద్య తదితర సంక్షేమ పథకాలకు సంబంధించిన క్లైములు సకాలంలో పరిష్కరించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పేద భవన నిర్మాణ కార్మికులు తమకు రావాల్సిన ఆర్థిక సహాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైములను వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి,అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే భవన నిర్మాణ కార్మికులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గొరిగే సోములు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బుడ్డ ప్రసాద్,నాయకులు గొరిగే మల్లేష్,నూకల సైదులు, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, బక్కిని చెన్నయ్య,వల్లం నాగరాజు,వెంకట్ రావు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే అవమానంపై కాంగ్రెస్ నేతల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**బైంసా సెప్టెంబర్ 1 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభ అనంతరం మైదానంలో 'శుద్ధీకరణ హవన్' నిర్వహించిన ఘటనను నిరసిస్తూ బైంసా లో కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖర్గేను అవమానించేలా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బైంసా టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్ళి సీఐతో పాటు ఏఎస్పీకి మెమోరాండం అందజేశారు.కాంగ్రెస్ నాయకుల ఆరోపణల ప్రకారం.. ఆగస్టు 8న హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొని ప్రసంగించారు. అనంతరం అదే మైదానంలో 'శుద్ధీకరణ' కార్యక్రమం నిర్వహించడం దళిత నాయకుడైన ఖర్గేను అవమానించడమేనని వారు పేర్కొన్నారు. ఈ ఘటన కుల వివక్ష, అంటరానితనం భావజాలాన్ని ప్రోత్సహించేలా ఉందని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బైంసా తాలూకా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు సాహెబ్ రావు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ టౌన్ అధ్యక్షుడు శరత్ డోంగ్రే, అన్మాస్ ఖాన్, మతిన్ ఖాన్ తదితరులు పోలీసు అధికారులను కలిసి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి తావులేదని, రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడు పాల్గొన్న సభ జరిగిన ప్రదేశాన్ని ఆయన అనంతరం 'శుద్ధి' చేయడం అత్యంత అభ్యంతరకరమైన చర్యగా వారు పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.మరోవైపు, హల్ద్వానీ ఘటనలో 'శుద్ధీకరణ' కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు మాత్రం కుల వివక్ష ఉద్దేశం లేదని, సభ అనంతరం మైదానంలో ఏర్పడిన అపరిశుభ్రత కారణంగానే హవన్ నిర్వహించామని చెబుతున్నారు. దీంతో ఈ వ్యవహారం రాజకీయ వివాదంగా మారింది.ఖర్గేను అవమానించే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ ఎస్సీ విభాగం నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు.

# ఎఫ్ఐఆర్‌లతో రాహుల్ గాంధీ గొంతును అణచలేరు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**
ఖమ్మం : లోక్‌సభ పక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ పై దురుద్దేశపూర్వకంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో సంజీవరెడ్డి భవన్ నుండి జెడ్పి సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది .ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గొంతును ఎఫ్ఐఆర్‌లతో అణచలేరని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల మధ్యకు వెళ్లి పోరాడుతుందని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షం యొక్క బాధ్యత అని, ప్రశ్నించే గొంతుకపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు."ఒక ఎఫ్ఐఆర్‌తో రాహుల్ గాంధీ పోరాటం ఆగదు.వంద ఎఫ్ఐఆర్‌లు పెట్టినా కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు.ఉత్తరాఖండ్ ఘటనపై స్పందిస్తూ, బీజేపీ కార్యకర్తల ప్రమేయం ఉన్నట్లయితే వారిపై కూడా ఎటువంటి పక్షపాతం లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సూడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ్ కుమార్ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు మెరుగు వెంకట నాయుడు నగర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిహెచ్ రాజు జిల్లా కార్యదర్శి బాలకృష్ణ ప్రభాకర్ వేణు శ్రీను జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే అందరి మన్ననలు పొందుతారు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి . మీడియా టుడే సెప్టెంబర్ 1**
ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తించినప్పుడే సహచరులు, అధికారులు, ప్రజల మన్ననలు పొందగలరని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం పదవీ విరమణ పొందిన రాజేందర్‌కు ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ రాజేందర్ తన సర్వీస్ కాలంలో అప్పగించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. 42 సంవత్సరాలు సుదీర్ఘ కాలం విద్యాశాఖలో వివిధ హోదాల్లో నిర్వహించిన పదవులకు వన్నె తెచ్చారని అభినందించారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాల్లో విద్యా రంగానికి సంబంధించిన విధుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, పదో తరగతి ఫలితాల మెరుగుదల, ఉపాధ్యాయుల పోస్టింగులు, బదిలీల ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర అభినంద నీయమన్నారు.క్లిష్టమైన సమస్యలు ఎదురైన సందర్భాల్లో కూడా ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా, సరైన నిర్ణయం తీసుకునే వరకు కృషి చేయడం రాజేందర్ ప్రత్యేకత అని తెలిపారు.ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమైన రాజేందర్‌కు కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా ఆయన సతీమణి భాగ్యలక్ష్మి కుటుంబ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తూ అందించిన సహకారంఅభినం దనీయ మన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ, శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజయలక్ష్మి సూచించారు. కుటుంబ సభ్యులు ఆయనకు తగిన సమయం కేటాయిస్తూ, అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా రాజేందర్, ఆయన సతీమణి భాగ్యలక్ష్మి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ పొందిన డీఈఓరాజేందర్ మాట్లాడుతూతనసేవాకాలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల అధికారులు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ లలిత, సీపీఓ క్రిష్టయ్య, డిసిఎస్వో కిరణ్ కుమార్, స్పోర్ట్స్ అధికారి రఘు, డిపిఆర్వో శ్రీనివాసరావు, ఎస్సి అభివృద్ధి అధికారి సుకీర్తి, మునిసిపల్ కమిషనర్ ఉదయ్, ఏఎంవో విజయపాల్ రెడ్డి,ఎంఈవో సేవా నాయక్, ఇతర మండలాల ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**PRTU మార్కూక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.రామకృష్ణ రెడ్డి ,తుమ్మ.కుమార్**



**మర్కుక్, సెప్టెంబర్ 1 ,మీడియా టుడే**
ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన "మహా ధర్నా" కార్యక్రమంలో మార్కూక్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా మార్కూక్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లా డుతూ... ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ డిఏ (ణూా)లను వెంటనే విడుదల చేయాలని, నూతన పిఆర్సి (౯ా=జ) నివేదికను అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్ (జూూ) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (౫ూూ) పునరుద్ధరించాలని, ఉపాధ్యాయుల 203 ఉపాధ్యాయులకు పాత మెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.?మండలం నుండి తరలివెళ్లిన ఉపాధ్యాయులు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసనలో చురుగ్గా పాల్గొని, ఉపాధ్యాయుల ఐక్యతను చాటారు. ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.? ఈ కార్యక్రమంలో మార్కూక్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ఎన్. రామకృష్ణారెడ్డి తుమ్మ కుమార్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షాబుద్దీన్, మండలమహిళా ఉపాధ్యక్షురాలు ఉమా రాణి, పి ఆర్ టి యు సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, డి.రవీందర్, ఎ.కనకారావు, జా.సంధ్యారాణి, భూపతి రెడ్డి, మధు, సంతోష్ కుమారి అన్నపూర్ణ, ప్రత్యూష , మోతీరామ్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఫ్లెక్స్ బోర్డ్ అద్దాలు బిజెపి నాయకులు దాడిచేసి పగలగొట్టడం పిరికిపంద చర్య-

**తీవ్రంగా ఖండించిన రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్**



**మీడియా టుడే, సెప్టెంబరు01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మనుగడ కరువైనందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక అందులో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక ప్రజా ఆదరణను చూసి జీర్ణించుకోలేక ముఖ్యంగా 40 సంవత్సరాల తర్వాత భువనగిరి నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ పక్షాన అనేక సంక్షేమ పథకాలను ముందుకు సాగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ను పగులగొట్టి కార్యాల సిబ్బందిపై దాడి చేయడం బిజెపి నాయకత్వ పిరికిపందల చర్యఅని రానున్న రోజుల్లో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని బిజెపి గుండాలకు తగిన గుణపాఠం చేస్తారని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, సహాయ కార్యదర్శి సుబ్బూర్ శ్రీనివాస్,నాయకులు సామల రవీందర్, ప్రవీణ్ కుమార్, సోమ రవీందర్ రెడ్డి, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్,గుమ్మిడిల రమేష్,రాజశేఖర్ సురేందర్, హెరాకర్ లకంజి,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలి..సీపీఎం

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో గుట్టలను పిండి చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతూ విచ్చలవిడిగా అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్టాలని పశువులు మూగజీవాల ప్రాణుల తోపాటు మనుషుల ప్రాణాలను కూడా హరించి వేస్తున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని తాహశీల్దారు కార్యాలయశీ నందు వినతి పత్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావుపార్టీ నాయకులతో కలిసి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకుండా గాలికి వదిలి వేయటంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మట్టి మాఫియా చెడ్డపేరు తెస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం, అధికార పార్టీ అండదండలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తూ సదరు అక్రమార్కులు ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకుండా ఉండటం వెనుక కారణమేంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు .గతంలో అక్రమ తవ్వకాల గురించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు పాదయాత్రలు నిర్వహించి పలుమార్లు స్థానిక తహసిల్దార్,జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరిస్తున్నారన్నారు. సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి భవిష్యత్తు పోరాటాలకు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,దూదిగం బసవయ్య, షేక్ లాల్ సాహెబ్, కరీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలన్నీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 01, 2026**

జిల్లాలో పెండింగ్ భూ సమస్యలన్నీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూభారతి, భూముల సర్వే, రి సర్వే, నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, తదితరాంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న భూభారతి భూ సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యల వివరాలు తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. 22 ఎ భూ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన భూముల సర్వే, రీ సర్వే వివరాలను సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన భూముల రీ సర్వే, ఇంకా మిగిలి ఉన్న రీ సర్వే వివరాలు అడిగారు. గ్రామసభలు ఏర్పాటు చేసిన తర్వాతనే సర్వే, రీ సర్వే ప్రక్రియలు చేపట్టాలన్నారు. గ్రామసభల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న సర్వే యంత్రాలకు మరో ఐదు యంత్రాలను అందిస్తామని, అధునాతన యంత్రాలను ఉపయోగించి సర్వే ప్రక్రియను మొత్తం పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. రోజువారీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేసుకోవాలన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో వేగం పెంచాలని ఆదేశించారు. రేషన్ డీలర్ల వారీగా అర్హులకు మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని తెలిపారు. సీఎంఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్ర విమర్శలు




**సూర్యాపేట, సెప్టెంబర్ 1 (మీడియా టుడే):**

ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం సూర్యాపేటలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసనగా సెప్టెంబర్ 2 నుంచి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జగదీశ్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్ పేరును కలవరిస్తున్నారని, కేసీఆర్ పేరును ప్రస్తావించకుండా ఆయన ఉండలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. పాలనపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని విమర్శించారు.

**జలదోపిడీపై ఎందుకు స్పందించడం లేదు?**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలదోపిడీకి పాల్పడుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలిస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. వలిగొండ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం వల్ల నల్గొండ, పాలమూరు జిల్లాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని జగదీశ్‌రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 3న మిర్యాలగూడలో నిర్వహించనున్న రైతు మహాధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు ఉప్పల ఆనంద్, ఆకుల లవకుశ, గుర్రం సత్యనారాయణరెడ్డి, జీడి బిక్షం, నెమ్మాది బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# 3న వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు మాజీ మంత్రుల రాక

**మీడియా టుడే సెప్టెంబర్ 01:**



ఈనెల 3న కోస్గిలో మాజిమంత్రులు సబితమ్మ, శ్రీనివాస్ గౌడ్ , కొడంగల్ మాజీ శాసన సభ్యుడు పట్నం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాలను నిరసిస్తూ జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చి 100 రోజులలో అమలు చేస్తామని చెప్పిన హామీని 1000 రోజులైన నెరవేర్చకపోవడం పట్ల నిరసన చేపట్టనున్నట్టు వారు తెలిపారు. కావున నియోజకవర్గస్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి కోస్గి మండల పట్టణ నాయకులంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ రెడ్డి, ఉసేనప్ప గౌడ్, వెంకటేష్, కోనేరు సాయప్ప, రాజశేఖర్ రెడ్డి, పోషప్ప, బుగ్గయ్య, నారాయణ, మన్నె నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక విద్య ద్వారా విద్యార్థుల సృజనాత్మకత పెరుగుతుంది

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) సెప్టెంబర్ 01, 2026**

విద్యార్థుల్లో ఆచరణాత్మక విద్య ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం తానూరు కేజీబీవీని (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల, వసతిగృహ ఆవరణలు పరిశీలించారు. ప్రతిరోజు మెరుగైన పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని తెలిపారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని చెప్పారు. అధికారులతో మాట్లాడుతూ, వసతి గృహ వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండాలన్నారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ వివరాలను అడిగారు. సమయానికి సిలబస్ పూర్తి చేసి ఇప్పటినుంచే విద్యార్థులను బోర్డు పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. మంచి విద్యతోపాటు ప్రతిరోజు తప్పనిసరిగా అన్ని పూటలా మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం అందించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే స్పందించి పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రతిరోజు అందిస్తున్న భోజన వివరాలు, తదితర సమాచారం అడిగి తెలుసుకున్నారు. బోర్డుపై గణితం సబ్జెక్టులోని లెక్కలను చేయించారు. లెక్కలను చేసిన విద్యార్థులను అభినందించి వారికి పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. ఉన్న సమయాన్ని చక్కగా వినియోగించుకొని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా బోర్డు పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టుల్లో సందేహాలు ఉన్నా, సౌకర్యాల కల్పనలో గాని ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని తెలిపారు. అంతకుముందు పెరల్స్ అగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్ భూములకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికై తానూరు మండలం మొగిలి గ్రామంలోని విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులైన రైతులు తమ భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో జీపీవో, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారుల ద్వారా బాధిత రైతుల సమగ్ర వివరాలు సేకరించేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఈ భూములకు సంబంధించి సమగ్ర సర్వే కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇటువంటి సమస్యలు ఉన్న గ్రామాల్లో వరుసగా గ్రామసభలు నిర్వహించి, భూములకు సంబంధించిన వివరాలన్నీ సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని రోడ్ల బాగుకై గ్రామస్థులు కలెక్టర్ కు విన్నవించగా, పరిశీలించి త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ విఠలేశుని దర్శనం చేసుకున్నారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ మహేందర్ నాథ్, ఎంపిడివో శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, మాజీ శాసన సభ్యులు విఠల్ రెడ్డి, సర్పంచ్ ఉష, ఉప సర్పంచ్ నితిన్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాల్సిందే టీజీఈ జెఎసి డిమాండ్

## ఐడీఓసీలో పెన్షన్ విద్రోహ దినం నిర్వహించిన ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు







**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని (ఒపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, టీజీఈ జెఎసి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఖమ్మం ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో "పెన్షన్ విద్రోహ దినం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లా చైర్మన్ టీజీ ఈ జెఎసి గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు, టీజీఈ జెఎసి భాగస్వామ్య సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల పెన్షన్ హక్కును పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు ఓపీఎస్ ఎంతో కీలకం: గుంటుపల్లి శ్రీనివాసరావు టీజీ ఈ జెఎసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించే పెన్షన్ విధానం వారి భవిష్యత్ జీవితానికి అత్యంత కీలకమైన అంశమన్నారు. ఎన్నో సంవత్సరాలు ప్రభుత్వ సేవలో పనిచేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన, భద్రమైన జీవితం అందించేందుకు పాత పెన్షన్ విధానం అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల పెన్షన్ హక్కును ప్రభావితం చేసే విధానాలను ప్రభుత్వం పునఃపరిశీలించి, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీఈ జెఎసి నిరంతరం కృషి చేస్తోందని, అవసరమైతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఉద్యోగుల సభకు ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు.కొంగర వెంకటేశ్వరరావు టీజీ ఈ జెఎసి ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పెన్షన్ అనేది కేవలం పదవీ విరమణ అనంతరం లభించే ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదని, ఉద్యోగులు మరియు వారి కుటుంబాల భవిష్యత్ భద్రతతో ముడిపడిన హక్కు అని అన్నార ు.ప్రభుత్వ సేవలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు పాత పెన్షన్ విధానం అవసరమన్నారు. ఓపీఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పెన్షన్ హక్కు కోసం సంఘటితంగా పోరాడుతాం: భాగస్వామ్య పక్షాల నాయకులు టీజీఈ జెఎసి భాగస్వామ్య పక్షాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల పెన్షన్ హక్కు కోసం సంఘటితంగా పోరాడతామని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పెన్షన్ ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు సంబంధించిన హక్కు అని, దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. "ఉద్యోగుల కోసం -- మా స్వరం వినిపిద్దాం.. పాత పెన్షన్ సాధించుకుందాం" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి టి ఆర్ ఎస్ యువజన నాయకులు రాకేష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో జిల్లా కార్యదర్శు లు , కొణిదెన శ్రీనివాస్,మోదుగు వేలాద్రి, యుటిఎఫ్ బాధ్యులు పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె. రంజాన్, టిపిటిఎఫ్ నుండి విజయ్, నాగి రెడ్డి, పెంక్షనర్ సంఘ బాధ్యులు ఎం.సుబ్బయ్య, రవి కుమార్, రవి,రమణ యాదవ్,క్లాస్ ఐవీ నుండి బిక్కు, వెంకటరమణ, పంచాయతీ రాజ్ నుండి రాజేష్, టి ఎన్జీవోస్ నుండి వల్లపు వెంకన్న, కొమరగిరి దుర్గాప్రసాద్, ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్,అస్లాం,తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, కోటపాటి రుక్మారావు, అస్లాం ,విజయ,కోమలి నాగిరెడ్డి, పరిష పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - నోటీసుల జారీ, అభ్యంతరాల పరిష్కారంలో జాప్యం వద్దు...ఈఆర్ఓ, ఐటీడీఏ పీవో బి. రాహుల్

**మణుగూరు, సెప్టెంబర్ 1(మీడియా టుడే):**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో వేగవంతంగా పూర్తి చేయాలని పినపాక నియోజకవర్గం ఈఆర్ఓ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల జారీ, ఓటర్ల నుంచి పత్రాల స్వీకరణ, అభ్యంతరాల పరిష్కారంపై ఆయన సమీక్ష నిర్వహించారు. నోటీసుల పంపిణీని వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు అందజేయాలని రాహుల్ సూచించారు. నోటీసు అందిన ఏడు రోజుల అనంతరం నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని తెలిపారు. ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులోగా విచారణ పూర్తి చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించాలని ఆదేశించారు. అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. క్లెయిమ్స్, అభ్యంతరాల సమయంలో సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై ఓటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్థితిని రోజువారీగా నోటీస్ బోర్డుపై నవీకరించాలని తెలిపారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు హక్కుకు సంబంధించిన పత్రాలను సమర్పిం చినప్పుడు వాటిని పరిశీలించి స్వీకరించాలని, ఏఈఆర్ఓలు, బీఎల్‌వోలు అందుబాటులో ఉండి ఓటర్లకు సహకరించాలని రాహుల్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా



పూర్తి చేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో మణుగూరు తహసీల్దార్ నరేష్, పినపాక నియోజకవర్గం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎలక్షన్ డీటీ రామారావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్లాస్‌ఖాన్‌పేట తండాలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నడిగూడెం, సెప్టెంబర్ 01 (మీడియా టుడే)-:**



ఎక్లాస్‌ఖాన్‌పేట తండా, సెప్టెంబర్ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎక్లాస్‌ఖాన్‌పేట తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పుల్లూరి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది గ్రామ ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుని, వైద్యుల నుంచి అవసరమైన సలహాలు, సూచనలు పొందారు. కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్నవారు అవసరమైన చికిత్స పొందాలని, దృష్టి సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచన మేరకు కళ్లద్దాలు ఉపయోగించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దరావత్ వరలక్ష్మి--డా. వెంకట రమణ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు విలువైన వైద్య సేవలు అందించిన పుల్లూరి కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా మరిన్ని వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాంబాబు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వృద్ధులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే అందరి మన్ననలు పొందుతారు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 1**

ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తించినప్పుడే సహచరులు, అధికారులు, ప్రజల మన్ననలు పొందగలరని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం పదవీ విరమణ పొందిన రాజేందర్‌కు ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ రాజేందర్ తన సర్వీస్ కాలంలో అప్పగించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. 42 సంవత్సరాలు సుదీర్ఘ కాలం విద్యాశాఖలో వివిధ హోదాల్లో నిర్వహించిన పదవులకు వన్నె తెచ్చారని అభినందించారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాల్లో విద్యా రంగానికి సంబంధించిన విధుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, పదో తరగతి ఫలితాల మెరుగుదల, ఉపాధ్యాయుల పోస్టింగులు, బదిలీల ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర అభినంద నీయమన్నారు.క్లిష్టమైన సమస్యలు ఎదురైన సందర్భాల్లో కూడా ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా, సరైన నిర్ణయం తీసుకునే వరకు కృషి చేయడం రాజేందర్ ప్రత్యేకత అని తెలిపారు.ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమైన రాజేందర్‌కు కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా ఆయన సతీమణి భాగ్యలక్ష్మి కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందించిన సహకారం అభినందనీ యమన్నారు.పదవీ విరమణ అనంతరం ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ, శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజయలక్ష్మి సూచించారు. కుటుంబ సభ్యులు ఆయనకు తగిన సమయం కేటాయిస్తూ, అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా రాజేందర్, ఆయన సతీమణి భాగ్యలక్ష్మి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ పొందిన డీఈఓరాజేందర్ మాట్లాడుతూతనసేవాకాలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల అధికారులు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ లలిత, సీపీఓ క్రిష్టయ్య, డిసిఎస్వో కిరణ్ కుమార్, స్పోర్ట్స్ అధికారి రఘు, డిపిఆర్వో శ్రీనివాసరావు, ఎస్సి అభివృద్ధి అధికారి సుకీర్తి, మునిసిపల్ కమిషనర్ ఉదయ్, ఏఎంవో విజయపాల్ రెడ్డి,ఎంఈవో సేవా నాయక్, ఇతర మండలాల ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న వరంగల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ సదస్సు

## విజయవంతం చేయాలని పిలుపు

**గరిడేపల్లి:సెప్టెంబర్ 01: మీడియా టుడే**

వరంగల్‌లో సెప్టెంబర్ 9న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండలాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఇన్‌ఛార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో గరిడేపల్లి, హుజూర్నగర్, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల సన్నాహక సమావేశం నిర్వహించారు.?ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ... 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. వర్గీకరణ ఫలాలు అందరికీ చేరాలంటే విద్య, రాజకీయం, ఆర్థిక రంగాల్లో మాదిగ జాతిని చైతన్యవంతం చేస్తూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా అవగాహన కల్పించేందుకే వరంగల్ సదస్సును నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల నాలుగు మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు ఏపూరి రాజు, ఎడవెల్లి చంద్రయ్య, కొత్తపల్లి రవి, ఎడవెల్లి అరుణ్, మెరిగ మట్టపల్లి, మచ్చ శ్రీను, గుండెపంగు బాబు, ఎడవల్లి బాటసారి, పోలే శ్యామ్, చిల్ల అశోక్, విజయ్



కుమార్, దూరే వినోద్, అలంపల్లీ శేఖర్, కొత్తపల్లి పవన్, పిట్ట వెంకటేష్, నకిరేకంటి రవి, మంద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ 'సమరభేరి'

**సెప్టెంబర్ 2 నుండి 8 వరకు గ్రామాలు, వార్డుల్లో పోరుబాట**

**420 హామీల మోసాలను ఎండగడతాం: బీఆర్ఎస్ నాయకులు**

**?గరిడేపల్లి మండల కేంద్రంలో కేటీఆర్ పిలుపు మేరకు సమరభేరి ఆయత్త సభ**

**గరిడేపల్లి: సెప్టెంబర్ 1: మీడియా టుడే:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా, వారి వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గవ్యాప్తంగా 'సమరభేరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు గరిడేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సమరశంఖం పూరించాయి. ?ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాట్లాడుతూ... 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, 1000 రోజులైనా ప్రజలను నట్టేట ముంచారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.?కార్యక్రమంలో ముఖ్యమైన అంశాలు:?మోసపూరిత పాలన: 1000 రోజుల్లో కాంగ్రెస్ చేసిన 420 వాగ్దానాల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం.?ఆగిపోయిన అభివృద్ధి: గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను నిర్వీర్యం చేయడంపై నిలదీయడం.? వారోత్సవ కార్యాచరణ: సెప్టెంబర్ 2 నుండి 8 వరకు నియోజ కవర్గంలోని ప్రతి గ్రామంలో రోజువారీ కార్యా చరణతో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడం.?ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, సర్పంచులు మాశెట్టి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్, మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, భాస్కర్, కడియం నళిని



వెంకటరెడ్డి, బిసి నాయకులు పోలేపల్లి ఆనంద్ బాబు, అధికార ప్రతినిధి రాం సైదులు, మండల మాజీ ప్రధాన కార్యదర్శి శరత్ సారథి, బుల్లెట్ వెంకటేశ్వర్లు, గడ్డం అనిల్, బెక్కం విజయ్, జయరాజు, దేవరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు వీరస్వామి, బాలకృష్ణ, సైదులు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 420 మోసాల పైన

**నేటి నుండి బిఆర్ఎస్ పార్టీ పోరు బాట - సెప్టెంబర్ 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు.**

**వివిధ అంశాలపై నిరసన కార్యక్రమాలు, బాకీ కార్డు ఉద్యమం..**

**ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా నిరసనలు..**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 1 :**

ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని.. ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు.. సెప్టెంబర్ 2 నుండి 7వ తేదీ వరకు పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ అంశాలపై నిరసన కార్యక్రమం తో పాటు బాకీ కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో.. బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమై.. నిరసన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి భరోసాకార్డుతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయక పోవడంతో వారిచ్చిన హామీ మేరకు ప్రజలకు ప్రభుత్వం బాకీ పడి, అప్పుల ప్రభుత్వంగా మారిందని, రేవంత్ సర్కార్ సిబిల్ స్కోర్ పడిపోయిందని విమర్శించారు. ప్రజలకు ఇవ్వాల్సిన బాకీలను ఎప్పటి వరకు ఇస్తారో సీఎం రేవంత్‌రెడ్డి గడువు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. నిరసన కార్యక్రమాలు వివరాలు.. ఈ నెల 2వ తేదీన పటాన్ చెరు మైత్రి మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ, బాకీ కార్డుల పంపిణీ - 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన అనంతరం ప్రతి గ్రామం, వార్డు, డివిజన్ లలో బాకీ కార్డుల పంపిణీ. 3వ తేదీన పటాన్ చెరు మైత్రి మైదానం వేదికగా ఫీజు రియంబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ కొరకు ర్యాలీలు, 4వ తేదీన కొల్లూరు డబల్ బెడ్రూమ్స్ వద్ద ధర్నా, కొల్లూరు, తెల్లాపూర్ డివిజన్. 5వ తేదీన వ్యవసాయం, రైతు భీమా అంశం పైన రైతు సదస్సు.గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో 6వ తేదీన తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, బస్తి దవఖానాల సాధన కోసం.. బీహెచ్ఈఎల్ నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు ఆటోల ర్యాలీఅనంతరం మహిళలు, సీనియర్ సిటిజన్స్ తో ఇస్నాపూర్ లో సమావేశం. 7వ తేదీన మండల, మున్సిపల్ కేంద్రాల ప్రజావాణిలో 420 హామీల అమలుపై వినతి పత్రాలు అందచేత నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు, రైతులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ అందుల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్. రేకులపల్లి భూపతిరెడ్డి

**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 01..**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామనగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అందుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అందుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల భవనం కలియతిరిగారు. భవనంలోని వంటగది,అంద విద్యార్థులకు ఏ విధంగా విద్యార్థులకు బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మామూలు విద్యార్థులకు విద్యా బోధించడం అనేది అతి కష్టమైన పరిస్థితులో జరుగుతుందన్నారు.అలాంటిది 1999 నుండి అంద విద్యార్థులను అక్కున చేర్చుకొని వారి భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్ సిద్దయ్య మరియు ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు.ఏదైతే స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య విద్యార్థులు ఓపెన్ స్కూల్లో పదవ తరగతి వరకు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు.అయితే మామూలు విద్యార్థులతో సమానంగా ఎస్ ఎస్ సి పరీక్షలు రాసే విధంగా సహకరించాలని కోరడం వారి దివ్యాంగ విద్యార్థుల పట్ల వున్న శ్రద్ధ తెలుస్తోందన్నారు. తన వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్,విద్యాశాఖ మరియు ఆయా అధికారులతో పాటు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటిగ్రేటెడ్ పాఠశాలల మరియు మోడల్ స్కూల్స్ ఇలా చాలా రకాలుగా పాఠశాలలను ఓపెన్ చేయడం జరుగుతుందని చెప్పారు.ఇదిలా ఉండగా జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ విద్యార్థులు వారికి అందిస్తున్న శిక్షణ ద్వారా వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం గుర్తింపు తెచ్చారన్నారు.ఇదే పాఠశాలలో చదువుకొని మరింత మంది దివ్యంగా అంద విద్యార్థులు ఉన్నతి కోసము జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఒక భాగమైన మలేరియా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న నాంపల్లి రజిని తోటి విద్యార్థుల కోసం 50 వేల విరాళం ఇచ్చే స్థాయికి ఎదిగింది అంటే ఎంత నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, దారం గంగాధర్, డాక్టర్ సవిత రాణి, సెర్ల దయానంద్, తాటి సుధాకర్ మరియు పలువురిని శాలువలు జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కేశ వేణు వయోజన విద్య ఉపసంచాలకులు ఏ పురుషోత్తం, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్,డిచ్పల్లి ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, అమృతపూర్ గంగాధర్,మూత జనార్ధన్ ఖ్యాతం హనుమాన్లు,గూడ శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ మరియు కనకయ్యలు పాల్గొన్నారు. అందు విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలకు అనుమతి కోరుతూ ఎస్పీకి వినతిపత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 01 భూపాలపల్లి నియోజకవర్గం**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న సమరభేరి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందించారు.రేపటి నుండి అనగా 02వ తేది నుండి 8వ తేదీ వరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలు,గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాలు శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అనుమతి,సహకారం అందించాలని ఎస్పీ ని కోరారు

# ఆర్ గ్యారంటీ అమల్లో కాంగ్రెస్ విఫలం

## రేపు బోధన్ లో బిఆర్ఎస్ ధర్నా

**మీడియా టుడే: (సెప్టెంబర్ 1): నిజామాబాద్ జిల్లా: బోధన్**



రాష్ట్ర ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బుధవారం బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించ నున్నట్లు తెలిపారు. మంగళవారం బోధన్‌లోని తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఎరువుల కొరత, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఇసుక మాఫియా, అవినీతి, పట్టణ పరిశుభ్రత వంటి సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బోధన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నారు. ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో ఆశ వర్కర్ల ఆందోళన సీఐటీయూ

## ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ఐక్యంగా పోరాడుదాం యాకూబ్

**గరిడేపల్లి : సెప్టెంబర్1: మీడియా టుడే:**



ఈరోజు గరిడేపల్లి లో కడప నాగమణి అధ్యక్షతన ఆశ వర్కర్ల జనరల్ బాడీ గరిడేపల్లిలో జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రమాదం ముంచుకొచ్చిందని అన్నారు కార్మికుల హక్కులు ప్రయోజనాలు పక్కన పెట్టి పాలకులు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అన్నారు మోడీ ప్రభుత్వం ఈ విధానాలను దుందుడుకుగా అమలు చేస్తున్నదని అన్నారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ తదితరుల పేర్లతో పనిచేస్తున్న కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు సూపర్వైజర్లు ఆఫీసర్లు అన్న బేధాలు లేకుండా పక్కనపెట్టి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కలిసి నడవాలని పిలుపునిచ్చారు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల అవసరమే లేదని మోడీ ప్రభుత్వం చెప్తున్న ఈ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు నామమాత్రంగా ఒకటి రెండు ఉంటే చాలు మిగిలినవన్నీ ప్రైవేటుపరం చేయటం లేదా అమ్మి వేయడం మూసివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలన్నీ తేడా లేకుండా అన్ని చుట్టుముట్టేసి ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నానని యాకూబ్ అన్నారు మరోపక్క విద్యుత్ సవరణ బిల్లు చట్టమైతే పెనుముప్పు రానున్నదని రైతులకు పేదలకు ఉచిత విద్యుత్తు ప్రమాదంలో పడుతుందని సాధారణ ప్రజలకు కరెంట్ బిల్లులు బాగా పెరుగుతాయి ఇందుకు అనుగుణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మూడవ డిస్కషన్ ప్రారంభించాలని ప్రయత్నం నిర్ణయించిందని అన్నారు బంగారం లాంటి బొగ్గు గని బుక్ గనిని కూడా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ అన్న తేడా లేకుండా అధికారంలో ఎవరన్నా సింగరేణి బొగ్గు బ్లాక్లు ప్రైవేటుపరం చేయడమే పనిగా పెట్టుకుంటున్నారని అన్నారు యావత్తు కార్మికులందరూ ఐక్య పోరాటాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎం ఉమా, పోలేపల్లి బువ్వమ్మ సుధా ఏ ధనలక్ష్మి,చన్నగాని సుజాత,శ్రీలక్ష్మి రమణ జయమ్మ కడప నాగమణి వెంకటమ్మ

మీడియా టుడే

బుధవారం, సెప్టెంబర్ 2, 2026

# జీవితంపై విరక్తితో బలవన్మరణం

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 1:**

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయికల్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన కొండాడి శ్రీనివాస రావు(51) కు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స తీసుకున్నారు. అప్పటినుండి మానసిక స్థితి సరిగా లేదు. మంగళవారం శ్రీనివాస రావు జీవితంపై విరక్తి చెంది రాయికల్ శివారులో మామిడి చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, కొడుకు కూతురు ఉన్నారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 1:**

రాయికల్ మండలం మూటపల్లి ప్రభుత్వ పాఠశాలలో సెప్టెంబర్ ఒకటవ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మంగళవారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు వృద్ధాప్యంలో చేయూతనందించే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం ఐదు సంవత్సరాలు సేవలందించే ప్రజాప్రతినిధులకు పెన్షన్ ఉన్నప్పుడు 35 నుండి 40 సంవత్సరాలు సేవలందించే ప్రభుత్వ ఉద్యోగులకు సరియైన పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన 6 డిఏలను, పిఆర్సి నివేదికను, హెల్త్ కార్డులను పెండింగ్ లో పెట్టి ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, మండల అధ్యక్షులు బొల్లె గంగాధర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాస్ రాజు, రాజకిరణ్, సుజాత, అంజు బేగం తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 1:**

రాయికల్ పట్టణంలోని ఎంఆర్సిలో మంగళవారం మండల విద్యాధికారి రాఘవులు అధ్యక్షతన మండల స్థాయి క్రీడల నిర్వహణ కోసం పిఈటిల సమావేశం నిర్వహించారు. ఈ నెల 9న అండర్ 14, అండర్ 17 బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్....10వ తేదీన అండర్ 14, అండర్ 17 బాలుర కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు....11వ తేదీన అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. అండర్ 14లో పాల్గొనే వారు 1.1.2013 నుండి జన్మించినవారు.... అండర్ 17లో పాల్గొనే వారు 1.1.2010 నుండి జన్మించినవారు అర్హులని... .వివరాలకు రాజగోపాల్ పిడి 9963220864 ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో పిడిలు క్రిష్ణ ప్రసాద్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్, గంగాధర్, ప్రతాప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల బిల్డింగ్‌లో సిరి కెరీర్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. బ్యాంకింగ్, కాల్ సెంటర్ సంస్థలతో పాటు నర్సింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాల కోసం అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యే అభ్యర్థులకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ, ఆయా సంస్థల్లో ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూలు చేపట్టారు. ఉద్యోగ అవకాశాల కోసం పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరై ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి జాబ్ మేళాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరి కెరీర్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, మరియు ,శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్, శ్రీ చందన ఇాచీవీ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ కామిశెట్టి రామకృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు...

# కొబ్బరికాయకు కరువు భక్తికి భారంగా మారిన ధరలు!

**- రానున్న రోజుల్లో మరింత పెంపు తప్పదా**






**యాదగిరిగుట్ట / హైదరాబాద్, సెప్టెంబర్ 01:** రాష్ట్రంలో వర్షాలు లేకపోవడం, కొబ్బరి సాగు దిగుబడి తీవ్రంగా పడిపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో కొబ్బరికాయ ధరలు చుక్కలనంటుతున్నాయి. హిందూ సాంప్రదాయంలో ఏ శుభకార్యమైనా, ఏ పూజ అయినా కొబ్బరికాయ సమర్పణ లేకుండా పూర్తి కాదు. అలాంటి పవిత్రమైన కాయ ఇప్పుడు సామాన్య భక్తుడికి అందని ద్రాక్షగా మారింది .కొబ్బరి సాగుకు ప్రసిద్ధి చెందిన కోస్తాంధ్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో గత రెండు సీజన్లుగా వర్షాభావ పరిస్థితులు, తీవ్ర ఎండలు, తెగుళ్ల దాడితో చెట్లు గెలలు వేయడం లేదు. దీంతో దిగుబడి 40 నుండి 50 శాతం తగ్గిపోయిందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

**మార్కెట్లో ప్రస్తుత ధరల పరిస్థితి:**

- హోల్‌సేల్ మార్కెట్లో: పెద్ద కొబ్బరికాయ రూ. 30 నుంచి రూ. 38 వరకు, చిన్న టెంకాయ రూ. 28 నుంచి రూ. 32 వరకు పలుకుతోంది.- కిరాణా, రిటైల్ షాపుల్లో: సాధారణంగా చిన్న కాయ రూ. 35 నుంచి రూ. 40, పెద్ద నాణ్యమైన టెంకాయ రూ. 50 వరకు విక్రయిస్తున్నారు.- సూపర్ మార్కెట్లలో (ఐ-మ్మీత్, ఝ్ఘ్ ర్ఘీత్, జీఐశీ మ్మీత్, =వశ్రీఖుఅఎవ మ్మీత్): ఆఫర్లలో కూడా రూ. 45 నుంచి రూ. 50 కి తగ్గడం లేదు.- ఆలయాల పరిసరాల్లో: భక్తుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఒక కాయను రూ. 50 నుంచి రూ. 55 వరకు విక్రయిస్తున్నారు. యాదగిరిగుట్ట వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో భక్తులపై అదనపు భారం పడుతోంది.

**వ్యాపారులకు కూడా గిట్టుబాటు కావడం లేదు:**

కొబ్బరికాయను చెట్టు నుంచి కోసి, పీచు తీసి నాణ్యంగా చేసి, లారీల్లో రవాణా చేయడానికి అయ్యే ఖర్చులు విపరీతంగా పెరిగాయి. డీజిల్ ధరలు, కూలీ ఖర్చులు, రవాణా ఖర్చులతో కలిపితే హోల్‌సేల్ లోనే రూ. 38 పడితే తాము ఎంతకు అమ్మాలని చిన్న వ్యాపారులు వాపోతున్నారు. ఇదే వ్యాపారాన్ని నమ్ముకుని జీవిస్తున్న వేలాది కుటుంబాలకు ఇది గడ్డుకాలంగా మారింది.

**కొబ్బరి బోండాం కూడా భారమే:**

ఎండలకు, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యులు తాగమని సూచించే కొబ్బరి బోండాం ధర మరింత మండిపోతోంది. ప్రస్తుతం మార్కెట్లో ఒక బోండాం రూ. 50 నుంచి రూ. 80 వరకు అమ్ముతున్నారు.

**రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం:**

వీటి ధరలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని కొబ్బరి సాగు వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్త పంట వచ్చే వరకు అంటే మరో 3-4 నెలల వరకు కొరత ఇలాగే కొనసాగుతుందని, రాబోయే వినాయక చవితి, దసరా, దీపావళి పండుగల నాటికి ఒక కొబ్బరికాయ ధర రూ. 70 నుంచి రూ. 90 దాటినా ఆశ్చర్యం లేదని వారు అంచనా వేస్తున్నారు. రోజురోజుకు దిగుబడి రాకపోవడం, రేట్లు అమాంతం పెరగడంతో భక్తులు కొనలేని పరిస్థితి వస్తోందని, ప్రభుత్వం వెంటనే కొబ్బరి రైతులను ఆదుకుని, దిగుమతులపై దృష్టి పెట్టకపోతే అటు పూజారులకు, ఇటు అమ్మకం దారులకు ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ డాక్టర్:జీ.వి మహేష్ నాథ్**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, గరిష్ఠ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవి మానస, ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్‌గాంధీపై ఎఫ్‌ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించాలి

**బీజేపీ కక్షసాధింపు రాజకీయాలను ఖండించిన కాంగ్రెస్ నేతలు.**




**సూర్యాపేట, సెప్టెంబర్ 1 (మీడియా టుడే)**

: ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న అన్నారు. బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాజ్యాంగం, సామాజిక న్యాయం, దళితుల ఆత్మగౌరవం గురించి ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా? ఇదేనా బీజేపీ మార్కు ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అక్రమ కేసులతో రాహుల్‌గాంధీ గొంతును అణచివేయడం బీజేపీ వల్ల కాదన్నారు. ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం ఎప్పటికీ ఆగదని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా జోనా ఫౌండేషన్ సేవలు

**రూ.26 లక్షలతో ఉచిత అంబులెన్స్.. రెండు ఫ్రీజర్ బాక్సుల అందజేత.**

**అభినందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.**




**సూర్యాపేట, సెప్టెంబర్ 1 (మీడియా టుడే):** పేదలు, నిరుపేద కుటుంబాలకు అండగా జోనా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ దంపతుల కుమారుడు గండూరి జోనా 6వ వర్ధంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రూ. 26 లక్షల విలువైన ఉచిత అంబులెన్స్, రూ. 1.80 లక్షల విలువైన రెండు ఫ్రీజర్ బాక్సులను అక్షర ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. జోనా జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా 330 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడాన్ని ప్రశంసించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలోని నిరుపేదలకు అండగా నిలవడం గొప్ప విషయమని, భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.



**రామంతాపూర్ యాదవ్ సంగం నూతన అధ్యక్షుడిగా సర్వ రాజు యాదవ్ గారిని ఎన్నుకోవడం జరిగినది..**



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103